**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:100 | గురువారం నవంబర్ 06 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# బీహార్‌లో ఎన్‌డిఎ కూటమిదే విజయం

## మరోమారు ప్రజలు పట్టం కట్టబోతున్నారు
## ప్రజల్లో మార్పు గమనించానన్న మోడీ



బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్ని ఎన్డీయే కూటమి ఈసారి సాధించబోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. మరోమారు ఎన్‌డిఎదే బీహార్ అని అన్నారు. ప్రజల్లో కనిపిస్తున్న మార్పునకు ఇది సంకేతం అన్నారు. 'ఆటవిక రాజ్య' నేతలు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. బిహార్లో తాను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రతిచోటా మునుపటి సభ కంటే భారీగా ప్రజలు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. బిహార్‌లో భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తల్ని ఉద్దేశించి మంగళవారం ఆయన నమో యాప్ ద్వారా ప్రసంగించారు. 'మేరే బూత్.. సబ్‌సే మజ్‌బూత్' అనే సంకల్పంతో భాజపా మహిళా కార్యకర్తలు అమోఘమైన కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. బిహార్ ఎన్నికలను నేనెంతో క్షుణ్నంగా పరిశీలిస్తున్నాను. అందువల్ల ఎన్డీయేదే గెలుపు అని ఖాయంగా చెప్పగలను. విజయంపై నాకెలాంటి సందేహం లేదు. పోలింగ్ మాత్రం ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. మహిళల సులభతర జీవనాన్ని మెరుగుపరడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్డీయే విజయం కోసం బిహార్ ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పిన ఓ మహిళతో మోదీ మాట్లాడుతూ- పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాల్లోనూ ఇదే భావన ఉందని అన్నారు.

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

### ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి



మిగతాది 2లో

## దుబాయ్‌లో కొనసాగుతున్న నారాయణ పర్యటన

### పెట్టుబడులు లక్ష్యంగా పలు సంస్థలతో భేటీ



మిగతాది 2లో



# కార్తిక పౌర్ణమి..

## శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

కార్తిక పౌర్ణమి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో శివనామస్మరణతో ఆలయాలు మారుమోగుతున్నాయి. తెల్లవారుజామునుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పలువురు భద్రాచలం వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. ఆలయాల్లో కార్తిక దీపాలు వెలిగించారు. దీంతో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ నెలకొంది.





# బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

**ఈ రెండు పార్టీలు ఒక్కటే అని రుజువయ్యింది**
**గత పార్లమెంట్ ఎన్నికల్లో వీరి బంధం బట్టబయలు**
**మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్న సిఎం**
**రేంవత్‌తో భేటీ అయిన క్రైస్తవ సంఘాల నేతలు**

బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి మాజీ సీఎం కేసీఆర్ తాకట్టు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎనిమిది చోట్ల డిపాజిట్ కూడా రాకపోవడానికి కుమ్మక్కు రాజకీయాలే కారణమని విమర్శించారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఎంతోదూరం లేదన్నారు. ఈ మేరకు ఈ రెండు పార్టీలు ఒక్కటే అంటూ బీఆర్ఎస్ బీజేపీ లపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధామంత్రి నరేంద్రమోదీకి మద్దతు ఇస్తున్న కేసీఆర్ తెలంగాణకి అత్యంత ప్రమాదకరమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు వేసినట్లేనని ఆరోపించారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిశారు. ఈ క్రమంలో సీఎంతో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సమావేశం అయ్యారు. పేజి 2లో

## దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం



హైదరాబాద్ అభివృద్ధి పై తనతో చర్చకు రావాలని సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్ అభివృద్ధి ఎవరి హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి.. పేజి 2లో

# అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

## తుఫాన్ నష్టం, పనుల పురోగతిపై పవన్ సమీక్ష



ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు.

పేజి 2లో



## జగన్ పర్యటనలో నిబంధనల ఉల్లంఘన.. వైకాపా మాజీ ఎమ్మెల్యే, నేతలపై కేసు



2లో

## నారా భువనేశ్వరికి పురస్కారాలు.. తెలుగు ప్రజలందరికీ గర్వకారణం: నందమూరి బాలకృష్ణ



2లో

## తిరుమల లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచాం: తితిదే ఛైర్మన్ బిఆర్ నాయుడు



2లో

## అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డికి ఇబ్బందేంటీ?: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పేరుతో భాజపా ఓట్లు అడుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేట్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సీఎం పాల్గొన్నారు."జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. నాలుగు వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం. హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. కిషన్‌రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదు. నిన్న నేను మాట్లాడిన మాటలను వక్రీకరించారు. మొదటి నుంచి నేను సెక్యులర్ భావాలు ఉన్న వ్యక్తిని. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించింది. కొడంగల్‌లో నేను 3 సార్లు గెలవడానికి మైనార్టీల సహకారం ఉంది. 20 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఇబ్బందులు లేకుండా చూశాం. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఎలా ఇచ్చారని కిషన్‌రెడ్డి అడుగుతున్నారు. ఎందుకు ఇవ్వొద్దో.. కిషన్‌రెడ్డి చెప్పాలి. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డికి ఏం ఇబ్బంది. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ ఒక్కటే. ముస్లింలను భారత రాష్ట్ర సమితి మోసం చేస్తోంది. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటుగా ఉంది. కేసీఆర్ పదేళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారా?" అని సీఎం ప్రశ్నించారు.

## జగద్గిరిగుట్ట బస్టాండ్‌లో యువకుడిపై కత్తితో దాడి



జీడిమెట్ల: హైదరాబాద్ నగరంలోని జగద్గిరిగుట్ట బస్టాండ్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగానే ఓ యువకుడిపై హత్యాయత్నం జరిగింది. రోషన్ అనే యువకుడిపై బాల్ రెడ్డి అనే రౌడీషీటర్, మరో వ్యక్తి కత్తితో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన యువకుడిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక లావాదేవీల నేపథ్యంలోనే ఈ హత్యాయత్నం జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

## తిరుమల లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచాం: తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తిరుమల దేవదేవుడి పవిత్రతను పెంచాలనేది బోర్డు నిర్ణయమని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు(%దీ= ఛీుఅఎబ%) పేర్కొన్నారు. ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

**ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తాం..**

"గతంతో పోలిస్తే తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయి. భక్తులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన పదార్థాలతో రుచికరమైన భోజనం అందిస్తున్నాం. తిరుమలలో రోజూ 1.5లక్షల నుంచి 2లక్షల మంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. లడ్డూ ప్రసాదంలో కూడా చాలా మార్పులు వచ్చాయి. ప్రసాదాలు పది రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తులు చెబుతున్నారు. తిరుపతి స్థానికులకు నెలకోసారి తొలి మంగళవారం 3వేల మందికి దర్శనం కల్పిస్తున్నాం. తిరుమలలోని కాటేజ్‌లకు గతంలో సొంత పేర్లు పెట్టుకున్నారు. వాటిని తొలగించి దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించాం. మొదటి బోర్డు మీటింగ్‌లోనే అన్యమతస్థులను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నాం.. కొందరిని తొలగించాం. ఏఐ సాంకేతికత సాయంతో 2గంటల్లోనే భక్తులకు దర్శనం ఏర్పాటు చేయాలని అనుకున్నాం.. కానీ, ఒక వర్గం ఏఐపై వ్యతిరేకత వ్యక్తం చేసింది. నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో మళ్లీ ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తున్నాం. తిరుమల కొండపై రాజకీయాలు మాట్లాడితే చర్యలు తీసుకోవాలని తీర్మానించాం. టూరిజం ప్యాకేజీలను రద్దు చేసి ఆ టికెట్‌లను సామాన్య భక్తులకు ఇస్తున్నాం.

**తితిదే పరిధిలోని ఆలయాల్లో నిత్యాన్నదానం...**

శ్రీనివాస సేతు పేరు బదులుగా తిరుపతి ఫ్లైఓవర్‌కు గరుడ వారధి అని పెట్టాం. కొండని ఆనుకొనివున్న స్థలంలో ముంతాజ్ హోటల్‌కి గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సీఎం చంద్రబాబు సహకారంతో ఆ హోటల్‌ను అక్కడి నుంచి తీసేయించి వేరే చోటికి మార్చాం. తిరుమలలో దాదాపు 1500 దుకాణాలకు ఇష్టా రాజ్యంగా అనుమతులు ఇచ్చారు. వాటన్నింటినీ క్రమబద్ధీకరిస్తున్నాం. బ్రేక్ దర్శనాలు మొన్నటి వరకు 10.30కి ఉండేవి.. ఇప్పుడు వాటిని తిరిగి తెల్లవారుజామునకి మార్చాం. అలిపిరి టోల్‌గేట్ వద్ద కొత్త సాంకేతికత ఏర్పాటు చేస్తున్నాం. శ్రీవాణి ట్రస్ట్ కింద 5వేల ఆలయాలు నిర్మించాలని తీర్మానించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఆలయాలు, భజన మందిరాలు నిర్మిస్తాం. తితిదేకు 100 ఎలక్ట్రిక్ బస్సులు ఇస్తామని కేంద్రమంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారు. వాటిని తిరుపతి, తిరుమల మధ్య నడపాలి అనుకుంటున్నాం. తితిదే పరిధిలో ఉండే ఆలయాల్లో నిత్యాన్నదానం ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే రెండు రాష్ట్రాలు రాజధానిలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపాయి. ఒంటిమిట్టలో 100 గదుల వసతి గృహం నిర్మాణం చేయలని నిర్ణయించాం.

**కరీంనగర్, దుబ్బాకలో శ్రీవారి ఆలయాల నిర్మాణం..**

వెంకటేశ్వర గోశాల నిర్వహణ మెరుగుపరచడంపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశాం. నివేదిక వచ్చిన తరువాత కార్యాచరణ ఉంటుంది. సిమ్స్ ఆసుపత్రిలో మెడికల్ మాఫీయా నడుస్తుంది.. ఆసుపత్రే మెడికల్ షాప్స్ నిర్వహించాలని నిర్ణయించాం. తిరుపతి ఎయిర్‌పోర్టుకు శ్రీవెంకటేశ్వర ఎయిర్ పోర్ట్ అని నామకరణం చేయాలని కోరుతున్నాం. పేరుతో పాటు ఎయిర్ పోర్ట్‌ని ఆలయం సెట్ లాగా ఏర్పాటు చేస్తున్నాం. తిరుపతి ఎయిర్ పోర్ట్ అంటే వెంకటేశ్వర స్వామి ఆలయం గుర్తు వచ్చేలా తీర్చిదిద్దుతాం. తిరుమలపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. టికెట్ల జారీలో సైబర్ నేరాలకు పాల్పడిన వారిని తొలగించి.. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్‌ని ఏర్పాటు చేశాం. అన్నమయ్య జన్మించిన తాళ్లపాకను అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. తితిదే కొనుగోళ్ల విభాగంలో జరిగిన అవకతవకలపై ఏసీబీ విచారణకు ఆదేశించాం. రూ.30 కోట్లతో కరీంనగర్‌లో, రూ.4.5 కోట్లతో దుబ్బాకలో శ్రీవారి ఆలయాలు నిర్మించనున్నాం" అని బీఆర్ నాయుడు తెలిపారు.

## బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ అని ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాశ, నిస్పృహతో ఉన్నారని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని రేవంత్‌కు అర్థమైందని సెటైర్లు గుప్పించారు. అందుకే తనపై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగారని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భావించి.. రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారన్న కేటీఆర్ అయ్యారు. ఆయన కంటే గట్టిగా తాను మాట్లాడగలనని... రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు. కానీ తమ అధినేత కేసీఆర్ సూచనల తోనే రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు తాను దిగటం లేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాలని కేసీఆర్ తనకు చెప్పారని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా విమర్శించినా.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి రేవంత్‌రెడ్డిని తాను గౌరవిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్‌రెడ్డి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో గన్, డ్రగ్ కల్చర్ పెరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్.. చెత్త సిటీ, క్రైం సిటీగా మారిందని విమర్శించారు. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు కేసీఆర్ హయాంలోనే నిర్మించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టారో చెప్పాలని సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వంద లింకు రోడ్లు నిర్మించామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్ మాదిరిగా రేవంత్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ సిటీలో మళ్లీ తాగునీటి కష్టాలు తెచ్చింది కాంగ్రెస్ సర్కార్‌నేనని విమర్శించారు. చెత్త సమస్య పరిష్కారానికి స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి తాము శ్రీకారం చుట్టామని నొక్కిచెప్పారు. మెట్రో నిర్మించిన ఎల్అండ్ టీని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఫ్లై ఓవర్లు, అండర్‌పాసులు నిర్మించామన్నారు. రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేదెవరో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ హయాంలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలిడేలు విధించేవారని, కేసీఆర్ పాలనలో24గంటలు నాణ్యమైన కరెంట్ అందించామన్నారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ వెలుగులు నిండాయని, గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. 16వేల నర్సరీలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. హెచ్‌వైడీఆర్ఏ జీవవైవిధ్యాన్ని నాశనం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదని అన్నారు. రేవంత్ బెదిరింపులకు ఎన్నో పరిశ్రమలు తరలిపోతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇక్కడ డ్రగ్స్ దందాను పట్టుకున్నారని, రూ.12వేల డ్రగ్స్ దొరికితే పట్టించుకోలేదా?.. తెలంగాణ ముఖ్యమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రిపోర్టును ఇంటింటికి పంపిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.5,328 కోట్లు ఖర్చు చేశామని.. మెట్రోపై రూ.1,722 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎస్ఆర్‌డీపీ కింద రూ.333కోట్లతో షేక్‌పేట ఫ్లై ఓవర్‌ను నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశామన్నారు. ఎర్రగడ్డలో రూ.900 కోట్లతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించామన్నారు. వెయ్యి పడకలతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూంలు కట్టామని, రెహ్మత్‌నగర్‌లో కట్టిన 3600 డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ వాళ్లు కడితే ఒక్కో డబుల్ బెడ్‌రూంకు రూ.కోటి ఛార్జ్ చేసేవారన్నారు. ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి కింద దాదాపు రూ.600 కోట్లు అందించామన్నారు. 106 మందికి దళితబంధు అందించామన్నారు. పండుగల కోసం 14కోట్లు అందించామని, అన్నపూర్ణ భోజనాల కోసం రూ.2కోట్లు చెల్లించినట్లు వివరించారు. మైనారిటీల కోసం 204 గురుకులాలను ఏర్పాటు చేశామని, రూ.51కోట్లతో గురుకులాలన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బోరబండలో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.87కోట్లు ఖర్చు చేశామని, రూ.17కోట్లతో ఫంక్షన్ హాలు నిర్మించినట్లు తెలిపారు. రూ.455 కోట్లతో పది సబ్‌స్టేషన్లను కట్టామని, జూబ్లీహిల్స్‌లో విద్యుత్ నిర్వహణ కోసం రూ.505కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ తాగునీరు ఇచ్చేందుకు రూ.30కోట్లు ఖర్చు చేశామన్న కేటీఆర్.. రూ.180కోట్లు మంచినీటి కోసం ఖర్చు చేసినట్లు చెప్పుకొచ్చారు. పార్కుల నిర్వహణకు రూ.20కోట్లు, డీఆర్ఎఫ్ పెట్టి ప్రజలకు సహాయక చర్యలు అందించామన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.5328 కోట్లు ఖర్చు చేస్తే.. రెండేళ్ల రేవంత్ పాలనలో ఎంత ఖర్చు చేశారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధిని చూపించి రేవంత్ ఓట్లు అడగాలని, గోపీనాథ్ వేసిన శిలాఫలకం జూబ్లీహిల్స్‌లో ఎక్కడికి పోయినా కనిపిస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు వచ్చాయని.. రేవంత్ పాలనలో ఎన్ని వచ్చాయని ప్రశ్నించారు. ప్రజలే న్యాయనిర్ణేతలని.. జూబ్లీహిల్స్‌లో సరైన జవాబిస్తారన్నారు.


## జగన్ పర్యటనలో నిబంధనల ఉల్లంఘన.. వైకాపా మాజీ ఎమ్మెల్యే, నేతలపై కేసు

మొదటి పేజీ తరువాయి

పమిడిముక్కల: పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, పలువురు వైకాపా నేతలపై కృష్ణా జిల్లా పమిడిముక్కల పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం జరిగిన వైకాపా అధ్యక్షుడు జగన్ పర్యటనలో వీరంతా పోలీసు నిబంధనలు అతిక్రమించారని, విధులకు ఆటంకం కలిగించారని అందులో పేర్కొన్నారు. పమిడిముక్కల మండలం గోపువానిపాలెం వద్ద హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించడవద్దని సీఐ చిట్టిబాబు మంగళవారం వైకాపా నేతలను కోరారు. ఈక్రమంలో తమ ఇష్టమొచ్చినట్టు అనిల్, ఇతర వైకాపా నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసు విధులకు ఆటంకం కలిగించారని కేసు నమోదు చేశారు. డ్రోన్ విజువల్స్ ద్వారా గుర్తించి మిగిలిన వారిపైనా కేసులు పెడతామని సీఐ చిట్టిబాబు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి నవంబర్ 05**



స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల కబడ్డీ పోటీలకి ఎంపికైన సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులలో అభినందించారు. డిస్ట్రిక్ లెవెల్ కబడ్డీ మద్దిర జోన్ లో మొదటి స్థానం సాధించి, ఖమ్మం-భద్రాద్రి ఉమ్మడి జిల్లా సెలక్షన్లలో పాల్గొని ఉమ్మడి జిల్లా టీంలో స్థానం సంపాదించిన బి.ఉదయశ్రీ మరియు ఎం.మౌనికలు నవంబర్ 8, 9, 10 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్ళ బయ్యారంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనబోతున్నారు.ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బి.అంజన్ బాబు గారు, సి.హెచ్.చందు గారు , విద్యార్థులకు అభినందనలు తెలియజేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు, ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు గారు, పి.ఈ.టీ, ప్రవీణ్ కుమార్, పి.ఈ.టీ, కరిష్మా తదితరులు విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ చాటి జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులను అభినందించారు

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

మొదటి పేజీ తరువాయి

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఏం చేస్తుందో చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ఏం చెప్పారో...ఏం జరిగిందో ప్రజలకు తెలిసిపోయిందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు, భారత రాష్ట్ర సమితికి మధ్య ఎలాంటి అవగాహనా ఒప్పందం జరగలేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్యనే అవగాహన కుదిరిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంతో పాటు జూబ్లీహిల్స్‌లోనూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.

## దుబాయ్‌లో కొనసాగుతున్న నారాయణ పర్యటన

మొదటి పేజీ తరువాయి

ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు విదేశాల్లో పర్యటిస్తున్నారు. ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను కలుస్తూ పెట్టుబడులకు ఏపీ అనువైన ప్రాంతమని చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు దుబాయ్‌లో, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించి ఇన్వెస్ట్‌మెంట్స్‌పై ఫోకస్ పెట్టారు. ఇప్పుడు తాజాగా మంత్రి నారాయణ బృందం దుబాయ్‌లో పర్యటిస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం మూడు రోజులుగా దుబాయ్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన కొనసాగుతోంది.

ఈరోజు (బుధవారం) బీఈ ఫెసిలిటీ, టెక్టాన్ ఇంజనీరింగ్, అరబ్ - ఇండియా స్పైసెస్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశంకానున్నారు. వేస్ట్ మేనేజ్మెంట్, రికవరీ ఎ=-లాంట్‌లు, వైద్య రంగంలో ఫెసిలిటీ సంస్థ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. విద్యుత్, ఆయిల్, గ్యాస్, వాటర్ ప్రాజెక్ట్ నిర్మాణంలో టెక్టాన్ ఇంజనీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ కంపెనీ పేరుగాంచింది. ప్రపంచంలో ఆహార ధాన్యాల ఎగుమతిలో అరబ్ - ఇండియా స్పైసెస్ సంస్థ రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆయా సంస్థల ఛైర్మన్లతో మంత్రి నారాయణ సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించనున్నారు. అనంతరం విదేశీ పర్యటనను ముగించుకుని రాత్రికి మంత్రి నారాయణ దుబాయ్ నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

## బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

మొదటి పేజీ తరువాయి

తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలపై సానుకూలంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కారిస్తానని మాటిచ్చారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలోని మైనార్టీలకు ఒక భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్ ఒక వైపు ఉన్నారని.. రాహుల్ గాంధీ, తాను మరోవైపు నిలబడ్డామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కేంద్రప్రభుత్వం ఎందుకు స్పందించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ ఇప్పటి వరకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజకీయ ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కేసుల విషయంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను ఎందుకు విచారణకు పిలవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అయ్యే పరిస్థితి ఉందని ఆరోపించారు. గతంలో కవితనే ఈ విషయాన్ని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసికట్టుగా జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క దళితుడే మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. తమ మంత్రివర్గంలో నలుగురు దళితులకు అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌కి అవకాశం ఇచ్చామని అన్నారు. అత్యంత నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలని ఈడీ ఆఫీసుకు పిలిచి విచారణ చేశారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో జరిగిన భేటీకి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతరావు, శ్రీ గణేష్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్, ఏఐసీసీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు అనిల్ థామస్, తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి పురస్కారాలు.. తెలుగు ప్రజలందరికీ గర్వకారణం: నందమూరి బాలకృష్ణ

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి లండన్‌లో రెండు అంతర్జాతీయ పురస్కారాలను అందుకోవడంపై ఆమె సోదరుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. భువనేశ్వరికి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

"లండన్‌లోని మే ఫెయిర్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రెండు విశిష్ట పురస్కారాలను నారా భువనేశ్వరి అందుకోవడం మా కుటుంబానికి, తెలుగు ప్రజలందరికీ గర్వకారణం. సమాజసేవలో చూపిన దృఢమైన నిబద్ధత, నైతిక విలువలతో కూడిన నాయకత్వానికి గుర్తింపుగా ఆమెకు 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025', హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డులు లభించాయి. భువనేశ్వరి దూరదృష్టి, కృషి, నిజాయతీ, ప్రజల పట్ల ఉన్న సేవాభావానికి అంతర్జాతీయ స్థాయిలో లభించిన గొప్ప గౌరవం ఈ పురస్కారాలు. ఆమె విలువలు, సేవా స్ఫూర్తి మనందరికీ ఆదర్శం" అని బాలకృష్ణ పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి

నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకు పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందలంలో, వాటిని వినియోగించే ప్రక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు..

# రామన్నపేటలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.05)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి చౌరస్తాలో నవంబర్ 8న రామన్నపేటలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం రోజున కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు గాడి శ్రీనివాస్,సిఐటియు మండల కన్వీనర్ కందడి దేవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1970లో సిఐటియు ఆవిర్భవించిన నుండి నేటి వరకు అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో దేశంలోనే అగ్రగామిగా కార్మిక సంఘంగా సిఐటియు పనిచేస్తుందని



అన్నారు.అదేవిధంగా కార్మికులకు నష్టం చేసే ప్రభుత్వ విధానాలను కార్మికులను ఐక్యం చేస్తూ,రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో రైతులకు అండగా నిలబడింది సిఐటియు అని అన్నారు.సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ కార్పోరేట్ ప్రయోజన కోసం,దేశ స్వతంత్రానికి,పూర్వం నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వము రద్దుచేసి,వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు.8 గంటల పని దినాలను శ్రమ కాలాన్ని బట్టి 12 గంటలకు పెంచుతూ కార్మికులకు నష్టం చేసే అనేక అంశాలను లేబర్కోడుల రూపంలో కేంద్ర ప్రభుత్వము తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ ,గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి మంద యాదగిరి,అధ్యక్షులు నాంపల్లి భాస్కర్, బట్టీల ఆంజనేయులు,పొట్ట దేవమ్మ, సుగుణ,ఉట్ల లింగమ్మ,చెలిమల బాలరాజు, కాడిగళ్ల బాబు,గొడ్డన్న శ్రీనివాసు, ఒణుక తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్,ఉద్యోగవాణి కార్యక్రమం యధాతధం

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.05)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం రోజున నిర్వహించే గ్రీవెన్స్,ఉద్యోగవాణి కార్యక్రమం యధాతధంగా ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.నవంబర్ 6 గురువారం రోజున నిర్వహించే గ్రీవెన్స్,ఉద్యోగవాణి కార్యక్రమం యధావిధిగా ఉంటుందని ప్రజలు,ఉద్యోగులు వారి యొక్క సమస్యల పై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కావున జిల్లాలోని ప్రజలు కలెక్టరేట్ కు వచ్చి ఫిర్యాదులు ఇవ్వవచ్చని అన్నారు.

# వైభవంగా పాలెం వెంకన్న దేవాలయంలో కార్తిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

## భక్తులు 140 కుటుంబాలతో కార్తిక వ్రతాలు...

జన సముద్రం న్యూస్ 5 నవంబర్ బిజినపల్లి మండలం

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి కార్తీక వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు.బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో జిల్లాలోని కావడంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 140 కుటుంబాలతో సామూహికంగా వ్రతాలు చేశారని అన్నారు.ఈ మాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి కథ విన్న,పూజించిన,



విశేష ఫలితం ఉంటుందని అన్నారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కు తుందన్నారు.ఈ వ్రతం చేయడంతో భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయి అని అన్నారు.కోరిన భక్తులకు ప్రతిరోజు దేవాలయం లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు,వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజనవసతి కల్పిస్తున్నట్లుతెలిపారు.

ఈకార్యక్రమంలోఅర్చకులు జయంత్,శుక్లా, అరవింద్, చక్రపాణి, బాలాజీ అన్న సత్రం సభ్యులు డాక్టర్ పి.గోపాల్, గాడి సురేందర్, శేఖర్, సుబ్రహ్మణ్యం, సూర్య కళ, భక్తులు శివుడు, శైలజ ఆలయ సిబ్బంది ఆర్. శివకుమార్,పురుషోత్తం ,బాబయ్య , భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదం..

# సుమోటోగా స్వీకరించిన హెచ్ఆర్సీ

జనసముద్రం న్యూస్ ,నవంబర్ 05



:రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాద ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయి కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ) సుమోటోగా తీసుకుని కేసు నమోదు చేసింది. మీడియా ఛానల్స్, పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనపై డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రోడ్లు రవాణా, భవనాల శాఖ, హెూంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ కు కూడా నివేదిక సమర్పించాలని హెచ్ఆర్సీ ఆదేశించింది. మరోవైపు చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీజీపీ శశిధర్ రెడ్డి, సీపీ అవినాష్ మహంతి, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు.(సోమవారం) తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సును కంకర లోడ్తో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న కంకర మొత్తం బస్సులో కుప్పగా పడిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయపడటంతో వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

# బాధితులకు అన్నీ విధాలుగా అండగా ఉంటాం

## మృతుల కుటుంబాలకు పరిహారం చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి

తాండూరు (నవంబర్ 5)

చేవెళ్ల మండలం మీర్జాగుడా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాండూరు పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన మహమ్మద్ ఖలీద్,సలీహ, జాహీరా ఫాతిమా,మరియు తాండూరు మండలం గౌతాపూర్ కు చెందిన ముస్కాన్ బేగం,తాండూరు పట్టణం వాల్మీకి నగర్ కు చెందిన కిష్టాపురం వెంకటమ్మ,బృందావన్





కాలనీకి చెందిన తబస్సుం జహాన్,ఓల్డ్ తాండూరుకు చెందిన దస్తగిరి బాబా (బస్సు డ్రైవర్) యాలాల్ మండలం పేర్కంపల్లి గ్రామానికి చెందిన సాయిప్రియ,నందిని,తనుష యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగంట బందప్ప,కురుగంట లక్ష్మీ దంపతులు మృతి చెందడంతో వారి వారి ఇండ్లకు వెళ్ళి వారి కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం తరపున ప్రకటించిన రూ.7లక్షల పరిహార%శీ% మొత్తం 13 మందికి రూ.91లక్షల విలువ గల చెక్కులను అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అనాథలైన ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యత నాదని,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి కట్టిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ గారు, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్టిసి ఆర్ఎం శ్రీలత,డిప్యూటీ ఆర్ఎం సరస్వతి,రెవిన్యూ, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవానికి హాజరైన చల్మెడ

జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ (నవంబర్ 5)

కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని చందుర్తి మండలం రామన్నపేట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది





ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఆ వెంకటేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గంలో చందుర్తి మండల ప్రజలు సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు తిప్పని శ్రీనివాస్ మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య మాజీ సర్పంచ్ దుమ్మ ఆనంద్ నాయకులు ఆయిల్నేని కమలాకర్ రావు వీర్లపల్లి రాజు ఎండి ఇస్మాయిల్ బైరగోని రమేష్, రాపల్లి గంగాధర్ పెగ్గర్ల రమేష్ రావు మాదాసు ప్రసాద్ పోతరాజు నగేష్ తిప్పని అజయ్ పోతరాజు తిరుపతి గుడిసె రమేష్ ఏరెడ్డి రాజిరెడ్డి లింగాల మల్లయ్య సిరికొండ మల్లయ్య మార్త గంగాధర్ రాజూరి రవీందర్ కపిల శంకర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి-శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పర్వదినం

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు దీపాల వెలుగులో ఆలయాలు

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.05)

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లిలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని బుధవారం రోజున స్థానిక నగరపాలక సంస్థలో,సంస్థ పరిధిలోని వార్డులలో,అలాగే మండల పరిధిలోని గ్రామాలలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో



జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురి ఇండ్లలో సత్యనారాయణ స్వామి వ్రతాలు-గౌరీ దేవి నోములు భక్తితో నిర్వహింపజేశారు. ఆలయాలను సందర్శించి,స్వామివారిని దర్శించుకుని దీపాలను వెలిగించారు.ఇదిలా ఉండగా మండల పరిధిలోని కనుముకుల గ్రామంలో గల శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామ ఆలయంలో ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వా మి సామూహిక వ్రతాలు,అనంతరం భజన మండల వారిచే భజన కార్యక్రమాలు నిర్వహింపబడ్డాయి. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో సహస్ర దీపోత్సవం కార్యక్రమం నిర్వహింపబడింది.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్తలు - నిర్వాహకులు పుష్పలత మల్లా రెడ్డితో పాటు జీ.వెంకట్రాంరెడ్డి,బాంధవి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారంలో మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు..

మేడ్చల్ మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్...

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్ లో మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ తో పాటు మల్కాజిగిరి గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన కార్పొరేటర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి నవంబర్ 6

కూకట్పల్లి 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లోని అపోస్టోలిక్ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశానికి ముఖ్యఅతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై సభలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ



క్రిస్టియన్ ఫెలోషిప్ సమావేశంలో పాస్టర్స్ అందరిని ఒకే వేదికమీద కలవడం ఆనందంగా ఉందని అన్నారు. విచ్చేసిన పాస్టర్లకు, సమావేశాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహికులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోశెట్టిగౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, పాస్టర్స్ శామ్యూల్ కోకిల, ఆర్.డి ప్రసాద్, టి.ఆర్.రాజు, ఎమ్. సత్యరాజు, నాగభూషణం, దేవదాస్, శామ్యూల్, ముకేశ్, కమలాకర్, జెర్మయ్య, నూతనబాబు, జాన్ ఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

# ఆపండి అయ్యా మీ రాజకీయాలు

- ప్రభుత్వ నిర్లక్ష్య నీడన వరుస రహదారి ప్రమాదాలు
- ఓవర్ లోడ్ రవాణాపై అధికారుల చర్యలేవీ?
- ఆర్టీసీ బస్సులకు ఫిట్నెస్, ఆక్యూపెన్సీ లిమిట్ వద్దా?
- ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలంటే లెక్కేలేదు!
- ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , మాజీమంత్రి ,పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి , మృతుల కుటుంబ సభ్యులుకు ఒక్కొక్కరు ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల చొప్పున ఎక్ర్స్ఫేషియా ప్రకటించాలి
- బ్యాతల శివ శంకర్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి



- ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ
- చేవెళ్ల మండల అధ్యక్షులు

జనసముద్రం న్యూస్ నవంబర్ 05 చేవెళ్ళ నియోజకవర్గం ప్రతినిధి.

చేవెళ్ల మండలం, మీర్జాపూర్ దగ్గర జరిగిన టిప్పర్, బస్సు దుర్ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని బ్యాతల శివ శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వ్యక్తం చేశారు. ఈరోజు చేవెళ్ల ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బ్యాతల శివశంకర్ మాదిగ సమావేశంలో మాట్లాడుతూ, వరుసగా జరుగుతున్న రహదారి ప్రమాదాలకు ప్రభుత్వ రవాణా వ్యవస్థ నిర్లక్ష్యమే కారణమని ఫైర్ అయ్యారు. అనేక సంవత్సరాలుగా రద్దీగా ఉండే రహదారి విస్తరణ చేపట్టక వరుస ప్రమాదాలు జరుగుతున్న గత, ప్రస్తుత ప్రభుత్వాలు ప్రస్తుత ఎమ్మెల్యేలు ఎంపీలు మాజీ మంత్రులు పట్టనట్లుగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఓవర్ లోడుతో వెళ్తున్న లారీలు, టిప్పర్లను రవాణా అధికారులు మామూళ్ల మాయలో పడి చూసి చూడనట్లుగా వదిలి వేయడం సామాన్యుల ప్రాణాలకు సంకటంగా మారిందని అన్నారు. ప్రభుత్వ ఉచిత హామీ వల్ల ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే మహిళ ప్రయాణికుల సంఖ్య పెరగడం కారణంగాను, ఆర్టీసీ బస్సులకు ఫిట్నెస్ లేకపోవడం కారణంగాను, అధికారుల నిర్వహణ లోపం వల్ల బస్సుల్లో వరుస ప్రమాదాలు జరగడం బాధాకరం అన్నారు. నిన్నటి ఘటన 20 కుటుంబాలను చిన్నాభిన్నం చేసిందని, ఏమిస్తే ఆ కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు అంటే విలువే లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని, వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రజల ప్రాణాలను రక్షించాలని సూచించారు. అదే రోడ్డు విషయంలో నిర్లక్ష్యం వాయించడం రోడ్డు విస్తరణ చేయకుండా ఎమ్మెల్యేలు ఎంపీలు పట్టించుకోకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగింది కాబట్టి ప్రమాదానికి ప్రజాప్రతిని కారణంగాబట్టి ఎమ్మెల్యే కాలే యాదయ్యగారు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు, మాజీమంత్రి,పట్నం మహేందర్ రెడ్డిగారు, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి గారు, మృతుల కుటుంబ సభ్యులుకు ఒక్కొక్కరు ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలి డిమాండ్ చేస్తున్నాం
ఈ సమావేశంలో చేవెళ్ల మున్సిపాలిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన తండాలు కాంగ్రెస్ తోనే అభివృద్ధి

-కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రాజేందర్ నాయక్

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.05)



జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని రామనుగుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కోక్యతండ చిరకాల కోరికను తీర్చిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.గిరిజనుల ఎన్నో ఏండ్ల ఎదురుచూసిన తండా రోడ్డు తండాకు వెళ్ళేటటువంటి రోడ్డు గత ప్రభుత్వం శంకుస్థాపనలు చేసి వదిలేసింది.ఇప్పుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గిరిజనుల కోరిక మేరకు హెచ్ఎండిఏ నిధుల ద్వారా రోడ్డు వేయడం గిరిజన తండాల్లో సంతోషకరమైన వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బీబీనగర్ మండల అధ్యక్షులు రాజేందర్ నాయక్ పాల్గొని గిరిజనుల కోరిక తీర్చినందుకు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.తండాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే అభివృద్ధి జరుగుతుందని,గతంలో కాంగ్రెస్ వల్లనే నాడు ఇందిరాగాంధీ సమయంలో అటవీ చట్టం గిరిజనులను ఎస్టీ జాబితాలో చేర్చడం గిరిజనలకు రిజర్వేషన్లను పెంచడంలాంటి అనేక కార్యక్రమాలు జరిగాయి.ఈరోజు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిన్నచిన్న తండాలను కూడా వదిలిపెట్టకుండా తండాలలో మౌలిక సదుపాయాలు రోడ్లు,మంచినీరు,బస్సు సౌకర్యం వంటి ఎన్నో కార్యక్రమాలు అనిల్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసినందుకు గిరిజనులు ఎప్పటికీ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రుణ పడి ఉంటామని,గతంలో ఎన్నోసార్లు అధికారులను గత ఎమ్మెల్యేకు చెప్పినా పట్టించుకోలేదని మంచి మనసున్న నాయకుడు అనిల్ కుమార్ రెడ్డి అని గిరిజన ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా గిరిజన తండా అభివృద్ధికి నిధుల కేటాయింపుకు సహకరించిన బీబీనగర్ మండల కాంగ్రెస్ నాయకుల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్,గోపి నాయక్ మోహన్ నాయక్,రాజు నాయక్,సుధీర్ నాయక్,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడ -హైదరాబాద్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలి

- తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా భిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు మెతుకు ఆనంద్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (నవంబర్ 5)




ఈరోజు తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతు హైదరాబాద్ -మన్నెగూడ రహదారి విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కమిషన్ల పై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాల పై లేదని వ్యాఖ్యనించారు.ప్రమాదం జరిగి రెండు రోజులు అవుతున్నా, సీఎం ఇప్పటిదాక స్పందించలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఎవ్వరూ బాధిత కుటుంబాలను ఇప్పటివరకు పరామర్శించలేదని తేలిపారు.కేవలం ప్రకటనలు చేయడం కాకుండా,ప్రభుత్వం బాధిత కుటుంబాలు మరియు గాయపడిన వారిని అన్ని విధాలా ఆదుకోవాలని అన్నారు.సంఘటన స్థలంలో బాధితులను పక్కనపెట్టి కాంగ్రెస్, బీజేపీ నాయకులు రాజకీయాలు మాట్లాడడం సిగ్గుచేటని వ్యాఖ్యనించారు.దామగుండం ప్రాజెక్ట్లో వేలాది చెట్లు ఉన్నా పనులు కొనసాగుతూనే ఉన్నాయని,కానీ హైదరాబాద్- మన్నెగూడ రోడ్డు విస్తరణ పనులు మాత్రం నిలిచిపోయాయని అన్నారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుడే నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచినా,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ పనులు మొదలుకాలేదని తేలిపారు. రోడ్డు విస్తరణ పనులు వెంటనే మొదలుపెట్టకపోతే,జిల్లా ప్రజలంతా పార్టీలకు అతీతంగా పాదయాత్రగా వెళ్లి సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి పిచ్చి పీక్స్ కి చేరిందన్నారు.ఈ మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు కార్తీక్ రెడ్డి, నాగేందర్ గౌడ్, కౌశిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య యత్నానికి కారకులను శిక్షించాలి

మహబూబాబాద్ జిల్లా
జన సముద్రం న్యూస్ ప్రతినిధి గంగారం మండలం నవంబర్ 5..



మహబూబాబాద్ జిల్లా ముత్యాలమ్మ గూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని గత నెల 31వ తారీకున ఆత్మహత్యయత్నానికి పాల్పడిన అమ్మాయిని గుట్టుచప్పుడు కాకుండా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో చేర్పించారు. ప్రస్తుతం ఆ విద్యార్థిని చావు బ్రతుకుల మధ్య చికిత్స పొందుతుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఆ అమ్మాయి ఆత్మహత్య యత్నానికి పాల్పడిందని వెంటనే ఐటీడీఏ పీవో స్పందించి విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సువర్ణపాక వెంకటరత్నం తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు తుడుం దెబ్బ కొత్తగూడ మరియు గంగారం మండల అధ్యక్షులు పూణెం సందీప్ పేనక వెంకన్న ఇరుప రవి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో వేములవాడ కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి నవంబర్ 5





వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రచారం?జూబ్లీహిల్స్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ?వేములవాడ టౌన్ ప్రెసిడెంట్ చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు ఈ ప్రచార కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ తో పాటు పులి రాంబాబు గౌడ్ సయ్యద్ సాబీర్ మర్రిపల్లి రాజు తోటరాజు గెంట్యాల ప్రకాష్ పల్లపు రాజేందర్ దూరం భూమేష్ గౌడ్ మారంపల్లి రాజయ్య అతార్ రెహమాన్ కొండ శేఖర్ గుడిసె కరుణాకర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారం ఆల్ఫా స్కూల్ విద్యార్థి సమీర్ ఖాన్ జాతీయస్థాయి పోటీల్లో ఎంపిక

జన సముద్రం న్యూస్ నవంబర్ 5 నల్గొండ జిల్లా




69వ (ఎస్ జి ఎఫ్ ఐ)ఇంటర్ డిస్టిక్ తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలు నల్లగొండ పట్టణంలో స్కూల్ గేమ్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోటీల్లో త్రిపురారం ఆల్ఫా స్కూల్ విద్యార్థి ఎండి సమీర్ ఖాన్ అండర్%-%17 విభాగం తైక్వాండో లో అద్భుత ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించాడు. అరుణాచల్ ప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి గేమ్స్కు అర్హత పొందాడు. విజేత సమీర్ ను ఆల్ఫా స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి సలీం, డైరెక్టర్లు ఖయ్యూం, సోహెల్, కోచ్ యూనుస్ కమల్ అభినందించారు. తల్లిదండ్రుల ఆశీర్వాదం, కోచ్, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే విజయం సాధించానని సమీర్ తెలిపాడు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాల్గొన్న క్రీడాకారులలో నల్లగొండ క్రీడాకారుడు సమీర్ ఖాన్ కీర్తి పతాకాన్ని ఎగురవేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. విజేతకు (ఎస్ జి ఎఫ్ ఐ) డిస్టిక్ సెక్రటరీ విమల చేతుల మీదుగా పతకం ప్రదానం చేశారు.

# విద్యార్ధులకు ఆర్థిక సహాయం అందజేసిన జనసేన నాయకులు ప్రేమ కుమార్.

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి నవంబర్ 6



కూకట్పల్లి పరిధిలో శ్రీకృష్ణ దేవరాయ కాపు యువసేన వారి ఆధ్వర్యంలో ఏడిద సుబ్రహ్మణ్యం,మణి దంపతుల కుమారుడు పవనకుమార్ , కుమార్తె దీపిక కు విద్యాభ్యాసం కొరకై 20 వేల రూపాయలు కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతులమీదుగా వారి నివాసం లో సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మట్లాడుతు సేవ దృప్రదం తో ఎస్ కే డి కే యువసేన గత కొని సంవత్సరాలు గా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున సభ్యులను అభినందించారు .ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు యల్. రాజ,గోగిశెట్టి భాస్కర్, బావిశెట్టి గోపి. హెచ్ ఎన్ .చైతన్య మరియు జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్,పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ర్ - పెద్దేముల్ రహదారి పనులకు వెంటనే మరమత్తులు చేపట్టాలి

## నిరసన తెలిపిన బుద్దారం యువత

జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (నవంబర్ 5)



తాండూరు -సంగారెడ్డి ప్రధాన జాతీయ రహదారిపై తాండూరు - పెద్దేముల్ వరకు రోడ్డుపై ఎర్పడిన గుంతలను పుడ్చివేసి త్వరలో నూతన రహదారి నిర్మాణం చేపట్టాలని బుద్ధారం యువత బుద్ధారం వంతెన వద్ద దర్నా నిర్వహించి నిరసన తెలియజేసారు.ఈ సంధర్బంగా నర్సిములు,అశోక్ మాట్లాడుతు చేవెళ్ల మీర్జాగూడా బస్సు ప్రమాదం చాలా భాదకరమైన విషయమని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రహదార్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే రహదార్ల నిర్మాణం చేపట్టకపోతే ఎలా అన్నారు.చేవెళ్ల బస్సు ప్రమాదం రోడ్డు ఇరుకుగా,గుంతలమయంగా ఉండటం వల్ల జరిగిందన్నారు.ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందే రహదార్ల నిర్మాణం చేపడితే ప్రాణాలను కాపాడిన వారు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధారం యువకులు తధితరులు పాల్గొన్నారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానం లో కార్తీకపౌర్ణమి సహస్ర బిల్వార్చన

### పంచామృత సహిత మహా రుద్రాభిషేకం ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో

జనసముద్రం న్యూస్ 05 నవంబర్ ఎల్కతుర్తి



ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవాలయం(శివాలయం) లో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో పంచామృత సహిత సామూహిక మహా రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన దూప దీపార్చనా కార్యక్రమం బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించబడింది. ఉదయం బ్రహ్మముహూర్తం నుంచే వేదపండితులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి బిల్వదళాలతో ప్రత్యేక అర్చన జరగగా, ఆలయ పరిసరాలు "ఓం నమః శివాయ" ఓం శ్రీ పశుపతినాథయ నమః నినాదాలతో మార్మోగాయి. మహిళా భక్తులు దీపాలు వెలిగించి స్వామిదర్శనం కోసం తరలి వచ్చారు.సాయంత్రం 6 గంటలకు ఆకాశదీప ప్రజ్వలన తోపాటు ఈశ్వరలింగ దీపార్చన అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. భక్తులు ఆలయ అర్చకులకు దీపదానములు సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందగా, అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ,కార్తీక పౌర్ణమి రోజున శ్రీ గౌరీ సమేత పశుపతినాథ్ స్వామికి పంచామృత సహిత సామూహిక రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన చేయడం మహాపుణ్యప్రదమని, దీపదానం ఆత్మశాంతి కుటుంబ సౌభాగ్యాన్ని ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి, కమిటీ సభ్యులు,యువకులు, మహిళా భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయ

# జగిత్యాల నియోజవర్గానికి చెందిన 4 గురికి 10లక్షల 25వేల రూపాయల LOC ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల నవంబర్ 05 జన సముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన పల్లపు సాత్విక్ హార్మోన్ డెఫిషియన్సీ తో బాధపడుతూ ఉండగా గ్రామ నాయకులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం 2లక్షల 75 వేల LOC ని అందజేశారు, రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కొదురుపాక కళావతి మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేల LOC నీ ,జగిత్యాల పట్టణ జెండా మైహేల కి చెందిన యండి మజీద్ కూతురు మజాబాతంకిన్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేలు జగిత్యాల పట్టణ హనుమాన్ వాడ కి చెందిన నలువల రమేష్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేల



రూపాయల LOC లను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

### ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ

జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు ఆక్సిజన్ కొరత లేకుండా ,ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిగింది. పెద్ద సిలిండర్,ఆక్సిజన్ పైపులు మాతా శిశు క్రిటికల్ కేర్ యూనిట్ కు అనుసంధానం చేశామని,నిరంతరం నియోజవర్గ అభివృద్ధి కి కృషి చేస్తామని,త్వరలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధి పనులకు దాదాపు టెండర్ ప్రక్రియ పూర్తిందని ,రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దామోదర రాజనర్సింహా, వీలైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా ఆహ్వానించి భూమి పూజ చేస్తానని తెలిపారు.

చాలా ఖర్చు తో కూడిన పలు వ్యాధులతో పాటు,అరుదైన వ్యాధులతో బాధ పడుతున్న జగిత్యాల కు చెందిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి కి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.,ఒక డాక్టర్ గా నన్ను గెలిపించిన జగిత్యాల నియోజకవర్గానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు., గత 2023 కు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కూడా నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత ఆయన్ను కలవగా కోట్ల రూపాయల పాత బకాయిలు విడుదల చేశారన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విదంగా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ తోట మల్లికార్జున్,ఖాజిం అలీ,సయ్యద్ గౌస్,మల్లేష్, రవి,సత్తిరెడ్డి,రామకృష్ణ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురునానక్ జయంతి వేడుకలు నిర్వహించిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల నవంబర్ 05 జన సముద్రం జిల్లా ప్రతినిధి



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గురునానక్ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ %బాజూ% రాజు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ సిక్కు మత స్థాపకులు గురునానక్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, సిక్కు సోదరులకు శుభాకాంక్షలు. వినయం, సేవాభావంతో జీవితాన్ని గడపాలని చెప్పిన గురునానక్ సందేశం సదా అనుసరణీయమని అన్నారు.గురునానక్ ప్రవచించిన ప్రేమ, కరుణ,మానవతా సందేశాలు అందరినీ సరైన మార్గంలో నడిపిస్తాయని ఆయన ఆకాంక్షించారు.శ్రమ గౌరవాన్ని, సంపాదించిన దానిని ఇతరులతో పంచుకోవాలని గురునానక్ బోధించారని ప్రజలు సోదరభావం, సామరస్యం,ఆత్మగౌరవంతో జీవించాలని ప్రపంచానికి చాటి చెప్పారు.గురునానక్ జీవితం,ఆయన బోధనలు మానవాళికి నిరంతరం ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ %బాజూ% రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,సమరసత వేదిక అధ్యక్షుడు గంగాధర్ నారేందులా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరు శ్రీనివాస్ వేముల దేవ రాజం గాదాసు భూమన్న కొత్తకొండ బాలన్న మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ తునికి అంజన్న చిలుక రాజన్న బా శెట్టి ప్రభాకర్ ఎడమల వెంకటరెడ్డి సిరిపురం గంగారం గణపతి నరేందర్ రాజు ఆర్ఎస్ఎస్ వీరన్న చిలుక సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం సబ్సిడీ తో రాష్ట్ర ప్రభుత్వం చేపల పంపిణీ

### అభినందనలు తెలిపిన మత్స్యకారుల మత్స్యకారుల సహకార సంఘం జయ్యారం గ్రామం అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు

మహబుబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 5



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, మత్స్యకారులకోసం ప్రవేశ పెట్టిన ఉచిత పథకం ఉచిత చేప పిల్లల పథకం ఉచిత రెండు లక్షల ముప్తై వొదు వేల చేప పిల్లల కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం ద్వారా మత్స్యకారుల ఆర్థికంగా అభివృద్ధి చెందుతారుని మత్స్యకారుల సాహకర సంఘం గ్రామ అధ్యక్షుడు,అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు జిల్లా మత్సి శాఖ శాఖ, అధికారులు గంగన్ శివ, ప్రసాద్, జిల్లా మత్స్య శాఖ పర్యవేక్షకులు దామర శ్రీనివాస్ ,ఏవో భాస్కర్, చిప్ ప్రమోటర్, కొత్తూరు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోడుగు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సహదేవ్, జిల్లా కార్యదర్శి పిట్టల ధనంజయ, మరిపెడ అధ్యక్షులు భయ్యా ఉపేందర్, చిన్నగూడూరు మండల అధ్యక్షులు గంగారబోయిన శ్రీనివాస్, కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో బీస్ మల్లేశం, వీరభద్రం, వెంకన్న, ఉప్పలయ్య రమేష్ వెంకన్న వీరన్న తదితరులు పాల్గొన్నారు

# స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు

జగిత్యాల నవంబర్ 05 జన సముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న సెకండ్ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోస్టర్ ను జగిత్యాల లో ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్. సంజయ్ కుమార్జగిత్యాల కరాటే చైర్మెన్ యం లింగయ్య,ఆర్గనైజర్ ఆరుముల్ల పవన్, కో ఆర్గనైజర్ గంగాధర్,ఆకాష్ మహెూదయ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రుపాలెం మండలం నర్సింహాపురం గ్రామంలో పట్టుపురుగుల పెంపకం సాగురైతు రంగారెడ్డితో కలిసి పరిశీలించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు..

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబర్ 05,



సెరికల్చర్ డిపార్ట్మెంట్ నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ద్వారా పట్టు పురుగుల పెంపకానికి సంబంధించిన వ్యవసాయం ఎర్రుపాలెం మండలం నరసింహాపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి రంగారెడ్డి అనే రైతు రెండు ఎకరాల భూమిలో సాగుచేయుచున్నారు.

ఈరోజు ఉదయం మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు రైతు రంగారెడ్డితో కలిసి పట్టుపురుగుల పెంపక కేంద్రాన్ని పరిశీలించి సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు మొదటి పంటగా అధికారులు చెప్పిన విధంగా అనుకున్న దిగుబడి వచ్చిందని రెండురోజుల్లో పంటను అమ్ముతానని అంతేకాక ఈ ప్రాంతంలో అట్టి సాగుకు అనుకూలమైన వాతావరణం ఉందని చిన్న,సన్నకారు రైతులు ఈ సాగు చేసుకోవడం వల్ల ఎటువంటి వర్షాలు, గాలిదుమ్ములు వంటి ప్రకృతి విపత్తులు వచ్చిన ఏటువంటి నష్టాలు రావని రైతుకు మంచి లాభసాటి వ్యవసాయంగా ఉంటుందని అన్నారు వీరివెంట మాజీ రైతుసంఘం నాయకులు శీలం వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు

# మార్కండేయ దేవాలయంలో కార్తీక పౌర్ణమి సత్యనారాయణ వ్రతాం. అతి వైభవంగా భక్తుల సందడి

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి పట్టణం లోని పద్మశాలి సంఘం మార్కండేయ దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతాం. అతి వైభవంగా భక్తుల సందడితో జరిగినది .ఇట్టి కార్యక్రమాన్ని పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు బింగి బిక్షపతి గారి అధ్యక్షతన ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి విచ్చేసిన అల్లె బాల్ లింగం బింగి రాములు చిట్టిప్రోలు శ్రీధర్ ఎలిమినేటి కుమార్. అమృతం ఆంజనేయులు సామల కనకరాజు అమృత సోమయ్య ఒంగరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.05) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:–



జూబ్లీహిల్స్ నియోజకవర్గం బూత్ నంబర్ 141,142,143 వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య తో కలిసి మాగంటి సునీత గోపీనాథ్ కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఘట్కేసర్ మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి,మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ బేతాళ నర్సింగ్ రావు,ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బిజిలి సదానంద,మేడ్చల్ మల్కాజిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ పదోన్నతి సన్మాన కార్యక్రమం

జన సముద్రం న్యూస్ ప్రతినిధి గంగారం మండలం.. నవంబర్ 5.



ఈరోజు గంగారం మండల కేంద్రంలో మిత్రలాభ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బూర్కా నాగలక్ష్మి యాకయ్య జిసిసి మేనేజర్ గా పదోన్న పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిసిసి సేల్స్ మెన్ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ములుగు జిల్లా జిసిసి మేనేజర్ గా పదోన్నతి పొందిన బుర్కా యాకయ్య ఎంతో క్రమశిక్షణతో వృత్తి నిబద్ధతతో ఈ స్థాయిని అధిరోహించటం మా అందరికీ మార్గదర్శకంగా నిలవడం ఎంతో ఆనందదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిత్రలాభ కుటుంబ సభ్యులు ఇరుప బుచ్చి రాములు. ప్రధాన కార్యదర్శి మొల్కం లక్ష్మీనర్సు. ముడిగా రాంచందర్.సువర్ణపాక పాపారావు.ఇరుప అనంతరావు. సారయ్య.ఈసం కృష్ణ.జజ్జరి లక్ష్మీనర్సు. మోకాళ్ళ సమ్మయ్య.చుంచ మహేందర్.శ్రీనివాస్.వాసం కోమ్మయ్యఈసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.05) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆకాశదీపం వెలిగించిన గ్రామ పురోహితులు గౌరీభట్ల విజయకుమార్ శర్మ.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సంకూరి కృష్ణ,సంకూరి బాలయ్య,ఆముదాల చంద్రయ్య గౌడ్,మడ్డి నరసింహ గౌడ్,ఉప్పల బ్రహ్మచారి,కుంచారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో రాజన్న ఆలయం వద్ద 250 మంది అన్నార్తులకు భక్తులకు అన్నదానం

### కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదానంతో పాటు అరటిపండ్లు స్వీట్ల పంపిణీ 1657 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నదాన సేవలు

**అన్నపూర్ణే! సదాపూర్ణే! శంకర ప్రాణ వల్లభే! జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాం దేహీ చ పార్వతి**

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 5)

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1657 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున దాతలు అందించిన సహకారంతో రాజన్న ఆలయం వద్ద 250 మంది పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు అరటిపండ్లు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా
డాక్టర్. వరప్రసాద్ స్వేత దంపతులు మరియు కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో



100 మందికి అలాగే కార్తీక పౌర్ణమి సందర్భంగా ఖతార్ లో ఉంటున్న దుర్గ చంద్రశేఖర్ రేణుక దంపతులు మరియు కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో మరో 100 మందికి ద్వారక శేఖర్ శ్రీదేవి దంపతులు అందించిన సహకారంతో మినరల్ వాటర్ బాటిల్స్ కోడలు పుట్టినరోజు సందర్భంగా శ్రీమతి. ఉగిలె అమ్మాయి గారు మరియూ కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో స్వీట్ల పంపిణీ కార్యక్రమం గుప్తదాత అందించిన సహకారంతో అరటిపండ్లు స్వీట్ల పంపిణీ పుట్టినరోజు సందర్భంగా వజ్జల పద్మ రాజేందర్ శర్మ దంపతులు
శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు దేవరాజు ఉమ





బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, గొంగళ్ల రవికుమార్, వొడ్యాల వేణు నాగుల చంద్రశేఖర్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ నక్క వేణు సగ్గ రాహుల్ ఉగిలే అమ్మాయి గౌరవేని దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## జన్నారం జనం ప్రెస్ క్లబ్ సభ్యుడి పుట్టిన రోజు వేడుకలు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 05

ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలంలోని జనం ప్రెస్ క్లబ్ సభ్యుడి పుట్టిన రోజు వేడుకలు తోటి జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జన సముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గం ప్రతినిధి మహేశ్ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో సంవత్సరం ఒక్క రోజు సొంతంగా జరుపుకునే వేడుక ఏదైనా ఉంది అంటే అదే పుట్టిన రోజు పోరు తెలంగాణ ప్రతినిధి అయినటువంటి అంబటి శరత్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రెస్ క్లబ్ తరఫున తెలుపుతూ ఉన్నాము. ఈ కార్యక్రమంలో జనం ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





## జూబ్లిహిల్స్ గల్లీల్లో భోజ్జు పటేల్

### కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఖానాపూర్ ఎమ్మెల్యే

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 05

జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో బాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని ఆనంద్ నగర్ , బంజారా నగర్, ఛత్రపతి శివాజీ నగరాలలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ తో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి బారి మెజారిటీ తో గెలిపించాలని కోరారు . నవీన్ యాదవ్ నీ గెలిపిస్తే జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో అడుగడుగున అబివృద్ధి కనిపిస్తుందని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలతో ముందుకెళ్తోంది అని ఆయన అన్నారు . ప్రచారంలో ఆయనకు స్థానిక కార్యకర్తలు , నాయకులు స్వాగతం పలికారు,పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .





## జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం....

### సోమాజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించాలని ఇంటింటికి ప్రచారం...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్ పరిధిలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇంచార్జ్ గా ఉన్న పోలింగ్ బూతులలో ఒకటైన 282 పోలింగ్ బూతులో స్థానిక నాయకుడు సత్యం యాదవ్ ఆధ్వర్యంలో రాణి చౌదరి తనతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది మహిళలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది.వీరిని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ 282 బూత్ ఇంచార్జ్ కొత్తగూడెం భద్రాద్రి జిల్లా అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఒకవైపు బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ సభ జరుగుతుండగా బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో 200 మంది బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు జాయిన్ అవ్వడం చర్చనీయాంశం మారింది...ఈ భారీ జాయినింగ్స్‌తో ఆ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఊపు వచ్చింది. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం పెరుగుతూ, నాయకత్వంపై నమ్మకం మరింత బలపడుతోంది. పార్టీలో జాయిన్ అయిన మహిళలు గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓట్ వేసి



నవీన్ యాదవ్ గారిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘం యువనాయకుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివసేన గారు కూడా గత కొన్ని సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో పని చేస్తున్నా తనకు తగిన గుర్తింపు లేకపోగా అనేక అవమానాలకు గురయ్యానని అందుకే ఈరోజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యానుని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గొంటి శ్రీనివాస్ యాదవ్ , మనోజ్ యాదవ్ కార్తీక్ యాదవ్ గొంటి విక్రమ్ యాదవ్ , ప్రేమ్ గౌడ్ , సాయి చారి ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పచ్చల కట్ట సోమేశ్వర ఆలయం లో కార్తీక పూర్ణమి

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి పట్టణం లోని స్థానిక పచ్చల కట్ట సోమేశ్వర ఆలయం లో ఘనంగా కార్తీక పూర్ణమి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా భక్తులు భారీగా పాల్గున్ని ప్రత్యేక పోజులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ కొల్లోరి రాజు నాగరాజు పంతులు కల్యా స్వాతి నాగరాజు దేవేందర్ నరేష్ తదితరులు పాల్గున్నారు.



## తీవ్రవ్యాధితో ప్రాణాల కోసం పోరాడుతున్న ఆటో డ్రైవర్.

జన సముద్రం న్యూస్ పినపాక,నవంబర్ 5.

**- దాతలు ముందుకు రావాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం,ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దోమల లక్ష్మణరావు ప్రాణాలతో పోరాడుతున్నాడు. కడుపు సంబంధిత తీవ్రమైన వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఖమ్మంలోని శ్రీ సాయి హాస్పిటల్ లో చేరాడు. వైద్యులు అతని పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. రోజువారీ ఆటో నడిపి కుటుంబాన్ని పోషిస్తున్న లక్ష్మణరావు పేదరికంలో చిక్కుకొని, వైద్య చికిత్స ఖర్చులకు డబ్బులు సమకూర్చుకోలేక తీవ్ర ఆందోళనలో ఉన్నాడు. భార్యతో పాటు ఇద్దరు చిన్నారులు కన్నీటి పర్యంతమవుతున్నారు. నా భర్త ప్రాణం నిలబెట్టాలంటే మీ సహాయం కావాలని లక్ష్మణరావు భార్య వేదన వ్యక్తం చేశారు. వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న ఈ కుటుంబానికి దయగల మనసులు, దాతలు తోచినంత ఆర్థిక సహాయం చేయాలని స్థానికులు, బంధువులు విజ్ఞప్తి చేస్తున్నారు. సహాయం అందించదలచిన వారు ఫోన్ పే నంబర్ 7013723777 కు నేరుగా డబ్బులు పంపించాలని లక్ష్మణరావు సతీమణి కోరుతున్నారు. ప్రాణాల కోసం పోరాడుతున్న ఈ పేద ఆటో డ్రైవర్‌కు మనసున్న మానవులు చేయూతనిస్తే ఒక కుటుంబం తిరిగి వెలుగులోకి వస్తుందని కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.



## భక్తి-శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పర్వదినం

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు దీపాల వెలుగులో ఆలయాలు

జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, నవంబర్ 5, మెదక్ జిల్లా:

చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని బుధవారం, ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురి ఇళ్లలో సత్యనారాయణ స్వామి వ్రతాలు- గౌరీ దేవి నోములు నిర్వహించారు. ఆలయాలను సందర్శించి,స్వామివారిని దర్శించుకుని దీపాలను వెలగించరు.



### డిస్టిక్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ఆహ్వానించిన జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్

జగిత్యాల నవంబర్ 05 జన సముద్రం జిల్లా ప్రతినిధి

ఇంటర్ డిస్టిక్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ 2025-26 ప్రారంభ కార్యక్రమానికి నవంబర్ 7వ తేదీ నుండి 9వరకు గీతా విద్యాలయం మైదానం లో జరిగే పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు ఆహ్వాన పత్రికను అందజేసిన జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు
ఈ కార్యక్రమంలో జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చన్ను వెంకటేష్,యూత్ నాయకులు యం ఏ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి కి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల నవంబర్ 05 జన సముద్రం జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారులుగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం సందర్భంగా హాజరై మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



### పెదవేడు గేట్ దగ్గర ముఖద్వారం ఏర్పాటు చేసిన దాతలు రాఘవేందర్ గౌడ్

జనసముద్రం న్యూస్ నవంబర్ 05 చేవెళ్ళ నియోజకవర్గం ప్రతినిధి.


షాబాద్ మండలం పెదవేడు గ్రామం లోనీ గేట్ దగ్గర సొంత డబ్బులతో ముఖద్వారం ఏర్పాటు చేసిన దాతలు రాఘవేందర్ గౌడ్ తన తమ్ముడు మహేష్ గౌడ్ పేరు మీదగా కామంతో ఊరు గేట్ దగ్గర ముఖద్వారం నిర్మించారు
ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్థులు చక్కటి దేవేందర్ రెడ్డి,బండిని జగదీష్ గౌడ్, క్రిష్ణయ్య గౌడ్, చక్కటి సుదర్శన్ రెడ్డి, చాకలి రాజు, కావలి శివ కుమార్, ల్ రాజు, తదితరులు పాల్గొనారు



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.05) జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మ రామ్ వర్మ,(వయస్సు.27 )సొంత ప్రాంతమైన చత్తీస్గడ్ నుండి గత సంవత్సరం బ్రతుకు దేరువు నిమిత్తం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ లోని డైరీ ఫార్మ్ నందు పనిచేస్తున్నాడు.రాను రాను అప్పుల భారం ఎక్కువై మనస్థాపము చెంది,డైరీ ఫాం పక్కన వేప చెట్టుకి తాడుతో ఉరిసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం,నవంబర్, 06.2025

# ఉప్పలపాడు శివాలయం లో ఘనంగా జరిగిన కార్తీక పౌర్ణమి పర్వదినం

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 5 :**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడు గ్రామం లో గల శివాలయం (బుగ్గమల్లయ్య)లో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆలయ పూజారి మేడిపల్లి లక్ష్మీ నరసింహ మూర్తి మాట్లాడుతూ స్వామివారి తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని, రాత్రి 7గం.ల 30ని.లకు 62 అడుగుల భారీ జ్వాలాతోరణం ఉంటుందని, ఈ జ్వాలా తోరణంలో పాల్గొన్న వారికి సకల పాప దోష నివారణ జరుగుతుందని చెప్పారు.



ఈ సందర్భంగా భక్తులకు పులిహోర, పాయసం ప్రసాదంగా అందిస్తున్నామని తెలిపారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక



**జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:నవంబర్ 5:**
ఈ నెల 3న ఆదిలాబాద్ లో నిర్వహించిన జోనల్ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో హనీషా అనే విద్యార్థిని ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి బుధవారం సాయంత్రం తెలిపారు. అండర్ 17 విభాగంలో ఈ నెల 7 నుంచి 9 వరకు మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థిని పాల్గొంటున్నట్టు పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు

# దేశ నాయకుల చిత్రపటాల కోసం ఆర్థిక వితరణ

**-రూ,10,000లు ను వితరణ చేసి దాతృత్వం చాటుకున్న యోగానంద .**
**-దాత యెగనందకు ఉపాధ్యాయులు , కమిటీ సభ్యులు అభినందనలు. కుందుర్పి, నవంబరు,**





**కుందుర్పి నవంబర్ 5,జనసముద్రం న్యూస్**
మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అపిలేపల్లి గ్రామ వాస్తవ్యులు పి. యోగానంద తమ దేశ స్వతంత్ర యోధులు , నాయకుల చిత్ర పటాల కోసం ఆ పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులైన బి, సి, తిమ్మప్ప కు రూ,10,000 రూపాయలును వితరణ చేసి తన ఉదార దాతృత్వంను చాటుకున్నారు.
అందుకు పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మన్న, జయశ్రీ, అనసూయమ్మ,గ్రామపెద్దలుకర్తనపర్తిరామాంజినేయులు, మాజీ సర్పచ్ ఉమాఓబులేషు, స్కూల్ కమిటీ ఛైర్మెన్ పద్మక్కమారుతి , వైస్ ఛైర్మెన్, హనుమంతరాయుడు, సభ్యులు, మల్లీ, చిరంజీవి జానాంపల్లి వీరాంజి, సోషల్ మీడియా అల్తాఫ్, , టైలర్ నాగరాజు మొదలగు వారు యోగానందను ప్రత్యేకంగా అభినందించారు.
ఒదేశ నాయకుల కృషిని ఈ సందర్భంగా వారు స్మరిస్తూ ప్రశంసిస్తూ వారిని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు మంచి బాటలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 21వ రోజు అన్నదానం సందర్భంగా పడాల చిట్టిరెడ్డి శ్రీమతి సుబ్బాయమ్మ దంపతులచే స్వాములుకి అన్నదానం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:05:**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.



21వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా పడాల చిట్టిరెడ్డి శ్రీమతి సుబ్బాయమ్మ దంపతులు వారి కుమారుడు రామకృష్ణారెడ్డి శ్రీమతి రాజేశ్వరి దంపతులు వారి మనరాలు సరిష్మారెడ్డి మనవడు మధుఅభిషేక్ రెడ్డి మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.

# వైభవంగా సీతారాముల కార్తీక పౌర్ణమి కళ్యాణం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 5:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సీతారాములను శోభాయ మానంగా ముస్తాబు చేసి సుందరంగా అలంకరించిన కళ్యాణ వేదిక వద్ద సీతారాముల కళ్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం చూడడానికి వందలాదిగా భక్తులు తరలివచ్చారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని రామాలయం లో మహిళలు పెద్ద సంఖ్యలో దీపాలను వెలిగించారు. సీతారాముల కల్యాణానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అర్చకులు వితరణ గావించారు. ఈ కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు వీణ రాఘవాచార్యులు ఘనంగా నిర్వహించారు

# ఉత్సాహంగా గన్నవరం లో జిల్లా స్థాయి యోగాసన ఎంపికలు

**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం ప్రతినిధి సురేష్**
కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం నాడు గన్నవరం బాలిక ఉన్నత పాఠశాల లో జిల్లా స్థాయి అండర్ 14,17యోగాసన బాల, బాలికల ఎంపికలు నిర్వ హించారు. క్రీడా ప్రాధికార సంస్థయోగ శిక్షకురాలు శిరీష జిల్లా నలుమూలలనుండివిచ్చేసిన బాల.భాలికలచే యోగ చేయించారు. ఈ కార్యక్రమం లో యోగ శిక్షకులు కనక భూషణం,జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి జి. రాంబాబు, గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులునాగ మల్లేశ్వరావు, గీత, టాన్య గిరి, కే వి రామారావు, వెంకటేశ్వరావు,శ్రీదేవి, శాంతి,భాస్కర్, లక్ష్మి, మల్లేశ్వరరావు,తదితరులు హాజరైనారు.





# బిక్కవోలు గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

- జై జగన్ నినాదాలతో మార్మోగిన సభావేదిక
- మళ్ళీ వచ్చేది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే
- కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, నవంబర్:05**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని బిక్కవోలు మండలం, బిక్కవోలు గ్రామంలో వైయస్ఆర్కాంగ్రెస్పార్టీకార్యాలయంనిమంగళవారం అనపర్తినియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిచేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు తరలివచ్చి జై జగన్ నినాదాలతో ఆ ప్రాంతాన్ని మార్మోగించారు, కార్యాలయానికి స్థలం అందించిన దాత నందిపాటి సత్తి రెడ్డి (గుడి సత్తి రెడ్డి)కి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ దుస్సాలువాతో సత్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోరాష్ట్రంసుభిక్షంగా,ప్రజలుసంతోషంగా జీవించేవారిని,కానీ నేటి కూటమి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని,ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని,అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అందచేశామని గుర్తుచేశారు,కానీ నేటి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను మరిచి,ప్రజలను మోసం చేస్తోందనీ,జగన్ హయాంలో పేదలకు ఆరోగ్యశ్రీ రక్షణ కవచంగా ఉండేదాని,ఇప్పుడు కూటమి ప్రభుత్వం దానిని విస్మరించిందని మండిపడ్డారు,
కూటమి ప్రభుత్వం మద్యం ద్వారా ఆదాయం పెంచుకునే పనిలో పడిందని,ప్రజలకు కల్తీ మద్యం అందిస్తూవారి ప్రాణాలను ప్రమాదంలో పడేస్తోందని విమర్శించారు,మా కార్యకర్తలని ఇబ్బంది పెట్టిన వారిని ఎవరినీ విడిచిపెట్టేది లేదని,మళ్ళీ వచ్చేది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని అప్పుడు వడ్డీతో సహ అన్నీ తిరిగిఇచ్చేస్తామని హెచ్చరించారు .రెడ్బుక్తో విర్రవీగుతున్న కూటమి నాయకులకు తగినగుణపాఠంచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈరోజు మా నాయకులను,కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న మీరు రేపు మా ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం విడిచి వెళ్లే పరిస్థితి వస్తుందని ఘాటుగా హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జంగా వీర వెంకట సుబ్బారెడ్డి (ఏ.ఎం.సీ మాజీ చైర్మన్),సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి), సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు)(అనపర్తి మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్), పోతుల వరప్రసాద్ రెడ్డి (బుజ్జి)(బిక్కవోలు మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్), బొడ్డు ముత్యాలరావు (వైయస్ఆర్సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ), మండా రాజారెడ్డి (వైయస్ఆర్సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి), సత్తి హరి ప్రసాద్ రెడ్డి(గ్రామ శాఖ అధ్యక్షులు), జంగా మురళీ కృష్ణారెడ్డి (గ్రామ ఉప సర్పంచ్), పడాల వీర వెంకట సత్యనారాయణరెడ్డి(పి. వి)(ఎంపీటీసీసభ్యులు),బుద్దాల కన్నారావు బ్రదర్స్, తమ్మిరెడ్డి నాగ శ్రీనివాస్ రెడ్డి (నాగు)(లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ మాజీ చైర్మన్)మరియువైయస్ఆర్సీపీనాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఆత్మ నిర్భార్ భారత్ స్వయం సమృద్ధి భారత్:బీజేపీ.. కూనవరం



**జనసముద్రం నవంబర్, తేది5:**
అల్లూరి జిల్లా భారతదేశ విదేశీ సహకారం లేకుండా స్వదేశీ విధానం స్వదేశీ వస్తువులు కొనటం పరిశ్రమలు అభివృద్ధి పరచటం దేశ సంపద దేశ అభివృద్ధికి దోహదం పడేలా భారత ప్రజలను చైతన్య పరచటం కోసం కేంద్రం బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్నదని అందులో భాగంగా అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం టేకుల బోరు నుండి కూనవరం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు కరక . పవన్ కుమార్ ఆధ్వర్యంలో కరపత్రాలు డోర్ స్టిక్కర్లు డోర్ టు డోర్ క్యాంపైన్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శులు మోదుగు పెరమయ్య బొర్రా కామేశ్వరి మాజీ జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య తదితరులు ప్రసంగిస్తూ నరేంద్ర మోడీ భారత ప్రధాని దేశం కోసం భారతదేశ రక్షణ రంగంలో దేశీయ పరిజ్ఞానంతో చేసిన ఆయుధాలతో పాకిస్తాన్ పై విజయం సాధించిందని బిజెపి నాయకులు తెలిపారు.
కొంతమంది దేశం కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్నఈఉద్యమాన్నివిమర్శించడంబాధాకరమన్నారు గతంలో భారత పాకిస్తాన్ యుద్ధం సమయంలో పాకిస్తాన్ చైనా లకు మద్దతు ఇచ్చిన వారు దేశం గురించి బిజెపి గురించి విమర్శించే అర్హత ఎక్కడదని ప్రశ్నించారు
విలీన మండలాల్లో బిజెపి కేంద్రం ఎన్డీఏ ప్రభుత్వం 32 గ్రామాల ప్రజలకు పోలవరం ప్యాకేజీ డబ్బులు ఇప్పించిందని .అన్నవరం బ్రిడ్జి కి నాలుగు కోట్ల రూపాయలతో మంజూరు చేయగా ప్రారంభ దశలో ఉన్న నదని తెలుసుకొని కొంతమంది ఉద్యమం పేరుతో కొత్త డ్రామాలు చేస్తున్నారని బిజెపి నాయకులు విమర్శించారు
త్వరలో చింతూరు మండల కేంద్రం లో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం అవుతుందని తెలిపారు ఆదికర్మ యోగి పథకంలో అవినీతి జరగకుండా అధికారులుచర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ కారం ధారయ్యా సీనియర్ నాయకులు తుర్లపాటి కృష్ణాజిల్లారావు పాయం వెంకయ్య. బి.వి.ఎస్. నారాయణ. మండల ప్రధాన కార్యదర్శి పాయం. వెంకన్న బాబు కారం సాగర్ ఊయిక శంకర్ కరక రాము గొల్ల ప్రవీణ్. ఊయిక. రత్తయ్య. తదితర నాయకులు పాల్గొన్నారు

# గన్నవరం మండలంలో “ఆత్మనిర్భర్ భారత్” కార్యక్రమం విజయవంతం

**గన్నవరం: నియోజకవర్గం ఇంచార్జ్**
**జన సముద్రం ప్రతినిధి సురేష్**
మండలపర్యటనలోభాగంగా గన్నవరం మండలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో “ఆత్మనిర్భర్ భారత్” కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.
అనంతరం గ్రామంలో విస్తృతంగా పర్యటించి “ప్రతి ఇంటా స్వదేశీ – ఇంటింటా స్వదేశీ” అనే నినాదంతో కూడిన స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా గన్నవరం మండలంలో 15 మంది శక్తి ప్రముఖులను కూడా నియమించడం జరిగింది.

**ముఖ్య అతిథులు, అధ్యక్షత:**
ముఖ్యఅతిథిగా:సూర్యలక్ష్మినారాయణ హాజరయ్యారు.

**అధ్యక్షత వహించినవారు:**
కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, గౌరవనీయులు చిగురుపాటి కుమార్ స్వామి మండల అధ్యక్షులు నీలం అశోక్

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:**



కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ – నాదెండ్ల మోహన్ ఏఎంసీ డైరెక్టర్ – కానూరు శేషమాధవి,?అసెంబ్లీ కన్వీనర్ – కురుమద్దాల ఫణికుమార్,?నీటి సంఘం అధ్యక్షులు – వెంకటేశ్వర రెడ్డి,?మండల ఉపాధ్యక్షులు – మోతే దుర్గారావు,?మండలసెక్రటరీ–పస్తం,ప్రసాద్, మండల జనరల్ సెక్రటరీలు – కిరణ్ సాయి, వెంకటకృష్ణ,?ఉంగుటూరుమాజీ మండల అధ్యక్షులు – రామ్ కోటి గన్నవరం మాజీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ,మండల ఉపాధ్యాయులు – పి. అనిల్, కోటేశ్వరరావు,ఆత్మనిర్భర్ భారత్ మండల కన్వీనర్పాముసిద్ధూ,అబ్బురిజాన్,అప్పలఆనంద్,మండల సెక్రటరీ – నాగరాజు,కొండ్రు ప్రకాష్, శివశంకర్,తదితరనాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలోపాల్గొనికార్యక్రమాన్నివిజయవంతంచేశారు.

# మత్స్య లింగేశ్వరుణ్ణి దర్శించుకున్న పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి





**జనసముద్రం న్యూస్,నవంబర్, తేది 5**
అల్లూరి జిల్లా, హుకుంపేట అల్లూరి జిల్లా లోని ప్రముఖ పుణ్య క్షేత్రం మత్స్య గుండం శ్రీ శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారిని కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం తెల్లవారుజామున పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, వారికీ ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారి తీర్ద ప్రసాదాలను అందజేయగా, పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు,
ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ మొదటి సారి స్వామి వారిని దర్శించుకోవడం ఆనందం గా ఉందన్నారు,ఇక్కడ ప్రకృతి, వాతావరణం ఆధ్యాత్మికతను విరాజిల్లెలా చేస్తుందన్నారు,మానసిక ప్రశాంతతకు నిలయం గా మత్స్య గుండం దేవాలయం ఉందని పేర్కొన్నారు, అంతకుముందు హుకుంపేట సీఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ సూర్య నారాయణ భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బంది సూచనలు జారీ చేసి, ప్రమాదకర ప్రదేశలకు భక్తులు వెళ్లకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించీ భద్రత ఏర్పాట్లు పరిశీలించారు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణి చేసారు,ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు పాంగి మత్స్య కొండ బాబు, మఠం సింహ చలం నాయుడు, మఠం రామ్ బాబు, అంగనైని ఆనంద్, అల్లంగి బాలయ్య, చెట్టి హరినాథ్, ఉల్లి వెంకట ప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇంటింటా స్వదేశీ స్టిక్కర్లను పంపిణీ :చేసిన మాడపాకుల శ్రీనివాసులు



**దొనకొండ నవంబర్ 5 జనసముద్రం :**

స్థానిక దొనకొండ పట్టణంలోని అన్ని షాపుల వద్ద ఆత్మనిర్బర్ భారత్ స్వయం సమృద్ధి భారత్, మనదేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహిద్దాం, అనే కార్యక్రమాన్ని దర్శి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాడపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల సారం రోజువారి జీవితంలో సాధ్యమైనంత వరకు భారతీయ ఉత్పత్తులను ఉపయోగించాలని, దిగుమొచ్చేసినటువంటి వస్తువులు బదులుగా స్వదేశీ వస్తువులనే వాడుకోవాలని, ఇంట్లోనూ పనిలోనూ సమాజంలోను భారతీయ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, మనదేశంలో ఉన్నటువంటి అన్నదాతలకు చేతి వృత్తి కళాకారులకు మద్దతుగా నిలవాలని, యువతకు పిల్లలకు స్వదేశీ భావాన్ని అలవర్చే విధంగా కొత్త తరానికి స్వదేశీ ప్రాముఖ్యతను తెలియజేయడమే ముఖ్య ఉద్దేశమని ఈ స్వదేశీ కార్యక్రమము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతురాజు వెంకట్రామయ్య, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మాజీ రోడ్ద వెంకట్రావు, బిజెపి నాయకులు బత్తుల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు పిచ్చిరెడ్డి, మండల ఓబీసీ ముఖ్య అధ్యక్షులు దయ్యాల వెంకట్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొదమల జాన్సన్, శ్రీనివాసరెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకులు పాపయ్య ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 5**



లక్కిరెడ్డిపల్లి మండలంలోని కస్తూరిరాజుగారి పల్లె గ్రామం,గురయ్యగారిపల్లెలో ఉండే టిడిపి సీనియర్ నాయకులు పాపయ్య కుమారుడు సుధీర్ ఇచ్చిన తేనేటి విందులో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,మిన్నం రెడ్డీ మౌర్య రెడ్డీ,మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎం డి సేపినాయక్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# జంబూపట్నం అగ్ని ప్రమాద బాధితులకు కంబాల చేయూత పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం.



**గోకవరం జనసముద్రం న్యూస్ నవంబర్ 5:**

కోరుకొండ మండలం జంబూపట్నం గ్రామంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. గ్రామానికి చెందిన కొడిప్రోలు శ్రీనివాసరావు, శ్రీమతి మంగ ఇంటి వద్ద చిన్న హొటల్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. ప్రమాదవశాస్తు గ్యాస్ సిలిండర్ పేలి పెంకుటిల్లు ధ్వంసం అవి, ఇంట్లో సామాన్లు కాలిపోయాయి. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కంబాల శ్రీనివాసరావుకి తెలపగా, ఆయన అందుబాటులో లేనప్పటికీ తక్షణమే స్పందించి వారికి నిత్యవసర వస్తువులు, సామాన్లు కొనుగోలు కోసం పదివేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అ నగదును రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, ప్రగాఢ ప్రభ, స్థానిక నాయకులు బాధితులు వద్దకు వెళ్లి నగదును అందజేసి, వారిని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

# రాయల్ ఏజెన్సీస్ వారి సిప్లాన్ డ్రిప్ & స్ప్రింకర్స్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 5**

లక్కిరెడ్డిపల్లి మండలంలోని పంచాయతీ బిల్డింగ్ దగ్గర లక్కిరెడ్డిపల్లె తెలుగు యువత అధ్యక్షుడు, బీసీ నాయకుడు కొలిమి పకీరయ్య నూతనంగా ఏర్పాటు చేసుకున్న సిప్లాన్ డ్రిప్ మరియు స్ప్రింకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి కొలిమి పకీరయ్యకు శుభాకాంక్షలు తెలిపి,నాణ్యమైన పరికరాలను రైతులుకి అందించాలని తెలిపిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు



**దొనకొండ నవంబర్ 5 జనసముద్రం :**

మండల కేంద్రంలో ని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో ఈరోజు భక్తులతో కిటకిటలాడింది శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని తెల్లవారుజాము నాలుగు గంటల నుండి భక్తులు కార్తీకదీపాలు వెలిగించి శ్రీ కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేక నిర్వహించి హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణ చేశారు ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

సాయంత్రం 6 గంటలకి జోలాతోరణం భజన కార్యక్రమంలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేసినట్టు శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు

# శాసనసభకు రాకుండా జీతాలు తీసుకోవడం దొంగతనమే అవుతుంది :యార్లగడ్డ



**గన్నవరం : నియోజకవర్గ ఇన్చార్జ్**
**జనసముద్రం ప్రతినిధి సురేష్**

వైసీపీ ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా జీతాలు తీసుకోవడం అంటే దొంగతనం చేసినట్టుగా భావించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అభిప్రాయపడ్డారు. బుధవారం కాణిపాకం వరసిద్ధి వినాయకుడ్ని దర్శించుకున్న ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యేలు 11మందిలో జగన్మోహన్ రెడ్డి మినహా మిగిలిన పదిమంది ఎమ్మెల్యేలు ప్రతినెల జీతాలు తీసుకుంటున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకించిన నేపథ్యంలో జీతాలు తీసుకోవటాన్ని యార్లగడ్డ తప్పుపట్టారు.

పనిచేయకుండా జీతాలు తీసుకోవడం ప్రపంచంలో ఎక్కడా లేదని ఎమ్మెల్యేగా గెలిచినవారు అసెంబ్లీ వచ్చి ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సి ఉండగా అసెంబ్లీకి గైర్హాజరవుతూ జీతాలు తీసుకోవడం అంటే ప్రజలను మోసగించడమేనన్నారు. తుఫాను వెళ్ళిపోయిన 11 రోజుల తర్వాత జగన్మోహన్ రెడ్డి కృష్ణా జిల్లాలో రైతుల పరామర్శ పేరుతో బల ప్రదర్శన చేయటం ఆయనకే చెల్లిందన్నారు. రైతులను పరామర్శించిన ఆయన వారికి ఏ విధంగా సహాయం చేస్తారని సూటిగా ప్రశ్నించారు.

తన సొంత నిధులతో రైతులని ఆదుకుంటారా అని నిలదీశారు.తుఫాన్సమయంలోప్రభుత్వయంత్రాంగం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రాణనష్టాన్ని నివారించడం తోపాటు ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించిందని పేర్కొన్నారు. అంతా అయిపోయిన తర్వాత ఇప్పుడు ఈయన తాపీగా భారీ జన సమీకరణతో పరామర్శ యాత్ర చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన బుద్ధిని మార్చుకొని శీతాకాల సమావేశాల్లో అసెంబ్లీకి రావాలని సూచించారు.

వైసీపీ హయంలో చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ను వైసిపి నాయకులు తిట్టినట్లుగా అసెంబ్లీలో టిడిపి శాసనసభ్యులు వ్యవహరించరని హామీ ఇచ్చారు. చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్ళిన జోగి రమేష్ కు జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వగా అదే టిడిపి, జనసేన శాసనసభ్యులు చేసి ఉంటే వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారని యార్లగడ్డ తెలిపారు.

కాణిపాకంఆలయంలోభక్తులకుఏర్పాట్లుబాగున్నాయా ని కితాబిచ్చారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే జగన్ మెహన్ తదితరులు పాల్గొన్నారు.

# మేము తలుపులు తెరిస్తే రాయచోటి వైసిపి ఖాళీ చర్చిద్దాం.. చర్చకు రండి. వైసీపీ నాయకులకు సవాల్ విసిరిన మంత్రి మండిపల్లి...

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 5**

లక్కిరెడ్డిపల్లి మండలం దేవళంపల్లెలో టిడిపి కార్యకర్తల సమావేశానికి హాజరైన రాష్ట్ర రవాణా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డసమావేశానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తల ఉద్దేశించి సభలో మాట్లాడుతూ

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి హయాంలో రాయచోటి నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలి...

ఏ విధమైన అభివృద్ధి రాయచోటి నియోజకవర్గంలో జరిగిందో చెప్పాలి...

ఎమ్మెల్యేగాఎవరున్నా .. కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు అనేటివి అవే జరుగుతూ ఉంటాయి....

.. ఐదేళ్లలో పనులు జరిగి ఉంటాయి ..అవన్నీ నేనే చేసినా అంటే ప్రజలు నమ్మరు

కలెక్టరేట్ భూములను కూడా నీ చెంచా గాళ్ళకు రిజిస్ట్రేషన్ చేయించలేదా? పేదలకు చెందిన వందల ఎకరాల భూములను ఫ్రీ ఓల్డ్ చేయించి పీలేరులో ఒక లీడర్, మదనపల్లి ఒక లీడర్, తంబళ్లపల్లి ఒక



లీడర్, రాయచోటి లో నువ్వు నీ అనుచరులకు రాయించలేదా ?పెద్దిరెడ్డి వాళ్లతో కలిసి నువ్వు పేదల భూములు లాక్కోలేదా?

ఓడిపోయిన నువ్వు 16 నెలలు కనిపించకుండా పోయావు...ఇప్పుడు నువ్వు కోటి సంతకాల పేరుతో గ్రామాలలోకి వెళ్లి కోడి ఏడుపులు ఏడుస్తున్నావ్.

మేము ఎక్కడ కూడా వైసీపీ కార్యకర్తల జోలికి వెళ్లలేదు.

మేము తలుపులు తెరిస్తే రాయచోటిలో వైసీపీ ఖాళీ అవుతుంది.. వైసిపి నాయకులను హెచ్చరించాడు



ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ అడవి అభివృద్ధి చైర్మన్ ఎర్రగుళ్ల రెడ్డెయ్య యాదవ్ ,మాజీ డిసిసి చైర్మన్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మార్కెట్ చైర్మన్ ఎస్ ఎం డి సేఫినాయక్, లక్కడిపల్లి బిజెపి అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు, తెలుగుదేశం మైనార్టీ నాయకుడు ఆరిఫ్,తెలుగుయువత అధ్యక్షుడు పకీరయ్య తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నిజమైన ప్రజానాయకుడంటే నారా లోకేషే : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 5**

తమకు వచ్చిన కష్టం చెప్పుకుంటే కరిగిపోయే మనసు ఒకటి ఉందన్న నమ్మకమే ప్రజలను ప్రజాదర్బార్ కు తీసుకొస్తోంది. మంత్రి నారా లోకేష్ కి చెప్పుకుంటే కష్టం తీరినట్టే అన్న భరోసా ప్రజల్లో ఉందని మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు.

ఈ నేపథ్యంలో ప్రజాదర్బార్ లో ప్రజల బాధలు ఆవేదనగా విన్న మంత్రి లోకేష్ మానవతా హృదయాన్ని బ్రహ్మానందరెడ్డి ప్రశంసించారు.

కన్నీళ్ళతో నిండిన పేదల కళ్ళలో ఆనందభాష్పాలు తెప్పించే అవకాశం తనకు దొరకడమే మహా భాగ్యంగా భావించే అసలైన ప్రజా నాయకుడు లోకేష్ అని, ప్రజలతో అనుబంధం, వారికి అండగా



నిలవాలనే తపన ఆయనలో ప్రత్యేకత అని ఎమ్మెల్యే జూలకంటి తెలిపారు.

ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాక, ఆశాకిరణం



చూపిస్తున్న లోకేష్ నాయకత్వం వల్ల తెలుగుదేశం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతోందని జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు.



## అభిమాని టీ కొట్టు దగ్గర ఆగి యోగక్షేమాలు, అడిగి తెలుసుకున్న మంత్రి మండిపల్లి




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 5**

లక్కిరెడ్డి పల్లె మండలంలోని లక్కిరెడ్డిపల్లె కార్యకర్తల సమావేశంకు వెళ్తూ మర్రిచెట్టు దగ్గర గల టిడిపి అభిమాని టీ కొట్టు షాప్ దగ్గర ఆపి వారి యోగక్షేమాలు, సమస్యలు, అడిగి అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి తెలిపిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .ఈ సందర్భంగా వారు మంత్రి కి దుశ్యాలువ గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో జనసేన అధ్యక్షుడు రాయి సుబ్బారావు



**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
**జీలుగుమిల్లి న్యూస్ నవంబర్ 5**

ఏలూరుజిల్లాజీలుగుమిల్లిమండలం తాటియాకులగూడెం గ్రామంలో పకృతి వ్యవసాయ విధానాలు పద్ధతులు రైతులకి అవగాహన చేయించడమే కాకుండా వాటి వల్ల వ్యవసాయ దిగుబడులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభా సాయకంగా ఉండే వ్యవసాయాన్ని వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తాటియాకులగూడెం జనసేన అధ్యక్షులు రాయి సుబ్బారావు గ్రామ రైతులు గంధం నాగయ్య చప్పిడి హరికృష్ణ రైతులు పాల్గొన్నారు


## వరికెపూడిశెల ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని నవంబర్ 10న దుర్గి తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వనున్న జలసాధన సమితి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం , నవంబర్ 5 :**

పల్నాడు ప్రజల జీవనాడి అయిన వరికపుడిసెల ప్రాజెక్టు పనులు ప్రభుత్వం వెంటనే ప్రారంభించవలసిందిగా కోరుతూ నవంబర్ 10వ తేదీన ఉదయం 10గం.లకు కారంపూడి తహసిల్దార్ కి వరికపూడిశెల జలసాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వనున్నారు. కావున 10వ తేదీన అందరూ కలిసి తప్పకుండా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని జలసాధన సమితి సభ్యులు కోరుతున్నారు.




## కార్తిక పౌర్ణమి శుభ సందర్భంగా శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రత్యేక పూజ

**సత్యసాయి జిల్లా కదిరి తాలూకా తలపుల మండలం**
**జనసముద్రం న్యూస్ నవంబర్ 5**

తలుపుల మండల పరిధిలోని పెద్దన్నావారిపల్లి శివాలయంలో స్వామి వారిని దర్శించుకుని భక్తులు కార్తిక దీపోత్సవంలో కార్యక్రమంలో పాల్గొని కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పరమశివుని దర్శనం చేసుకొని స్వామి వారి కృప ప్రజలందరిపై ఉండాలని ప్రత్యేక పూజాలు చేసారు అనంతరం భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు

## శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు.



**పుల్లల చెరువు,నవంబర్ 6 జనసముద్రం న్యూస్..**

కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో బుధవారం మారుమోగిపోయాయి.మండలంలోని పుల్లల చెరువు లోని భవానీ శంకర ఆలయం,చాపలమడు గు లోని ఉమా మహేశ్వర ఆలయం,శతకొడు లోని సప్తకొటేశ్వరాలయాలు హరహరమహాదేవ,శంభోశంకర నినాదాలతో ఆలయాలు మారుమోగిపోయాయి.కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు,పురుషులు ప్రాథ: కాలం నుండి శివపార్వతులను దర్శించి భక్తితో పూజలు నిర్వహించారు.శివపార్వతుల కు భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.ఆలయాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉపవాస దీక్షతో 365 ఒత్తులతో దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది..భక్తులు శివపార్వతుల కల్యాణాన్ని వీక్షించి తరించారు.ఆలయపూజారులు అష్టోత్తరం,స శతనామావలి,రుద్రాభిషేకంలను నిర్వహించారు.భక్తులు స్వామి,అమ్మ వార్లప్రసాదాన్ని స్వీకరించారు.అన్న దానం నిర్వహించారు.రాత్రికి జ్వాలాతోరణం,ఉత్సవ మూర్తుల ఊరేగింపు కన్నుల పండువలా జరిగింది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాడర్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేనల్లమిల్లి ముందడుగు

## ప్రతి మండలంలో క్యాడర్‌తో ప్రత్యక్షంగా సమావేశమయ్యే కొత్త కార్యక్రమం ప్రారంభం




**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:05:**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో క్యాడర్ కోసం ఎమ్మెల్యే నల్లమిల్లి అనే వినూత్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.

పార్టీ కార్యకర్తలు,స్థానిక నాయకులు,అధికారులతో సమావేశమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు.మొదట అధికారులను, కార్యకర్తలను సమన్వయం చేసి కార్యకర్తలు పేర్కొన్న సమస్యల పరిష్కారానికి సూచనలు చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి, అనంతరం క్యాడర్‌తో గంటన్నరకు పైగా చర్చించి వారి అభిప్రాయాలనుశ్రద్ధగావిన్నారు.గ్రామస్థాయిలో పార్టీనిబలోపేతం చేయాలని, నాయకులు–కార్యకర్తల మధ్య సమన్వయం అత్యవసరమని సూచించారు.

ప్రతి నెలా నాలుగు మండలాల కార్యకర్తలకు ఇలాగే సమయం కేటాయిస్తానని తెలిపారు.

కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు,గడచిన 16 నెలల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేసాం. అయితే బిజీ షెడ్యూల్ కారణంగా కార్యకర్తలకు సమయం కేటాయించలేకపోతున్నానన్న అభిప్రాయం వచ్చింది.

అందుకే నెలలో పదిరోజులు ప్రతి మండలంలో కార్యకర్తలతో కూర్చుని వారి సమస్యలు వినేందుకు ఈ కార్యక్రమం ప్రారంభించాం అని వివరించారు.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భారీ లోటు బడ్జెట్‌ను వదిలిపెట్టినా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం నాయకత్వంలో అభివృద్ధి–సంక్షేమాలను సమపాళ్లలో కొనసాగిస్తున్నామని చెప్పారు. కేంద్రం నుంచి కూడా విశేష సహకారం లభిస్తోందని తెలిపారు.సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంతో వైఎస్సార్‌సీపీ విమర్శలకు తావులేదన్నారు.తూర్పుగోదావరి జిల్లాలో బీజేపీకి తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉండటంతో రాజమండ్రి, విజయవాడ, అనపర్తి మధ్య నిరంతరం పార్టీ కార్యక్రమాలుకొనసాగుతున్నాయని చెప్పారు.

ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి పదకొండు గంటల వరకు కార్యక్రమాలు సాగుతున్నాయి. కుటుంబానికి కూడా సమయం కేటాయించలేని పరిస్థితి. అయినా కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చి వారితో నేరుగా కలుస్తున్నాను అని నల్లమిల్లి వివరించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు అందరూ కలసికట్టుగా పని చేయాలని, చిన్నచిన్న విభేదాలు పక్కన పెట్టాలని ఎమ్మెల్యే నల్లమిల్లి పిలుపునిచ్చారు

## పేదల ఆరోగ్య హక్కు కోసం ముమ్మరంగా కోటి సంతకాల సేకరణ

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమానికి పిలుపు :- బిక్కవోలులో రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి..

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు నవంబర్:05**

తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలుమండలంమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేదల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందనే ఆందోళనతో, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బిక్కవోలు గ్రామంలో "కోటి సంతకాల సేకరణ – రచ్చబండ కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ సత్తి మాట్లాడుతూ..మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేపట్టాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పార్టీ శ్రేణులు ఊరూరా తిరిగి ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ సంతకాలు సేకరిస్తున్నారని చెప్పారు.రాష్ట్రంలోని పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని,వాటిలోఐదుఇప్పటికేప్రారంభమయ్యాయని గుర్తుచేశారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం పేరుతో ప్రజారోగ్య వ్యవస్థను ప్రైవేటు చేతుల్లోకి నెట్టివేస్తోందని,ఇది పేదల విద్యా–ఆరోగ్య రంగాలకు తీవ్రమైన ప్రమాదమని ఆయన పేర్కొన్నారు.ఈ కుటిల ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ద్వారా గవర్నర్‌కు ఫిర్యాదు చేసి ప్రజా గళాన్ని వినిపించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ



ఉద్యమంలోభాగస్వాములుకావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జంగా వీర వెంకట సుబ్బారెడ్డి (ఏ.ఎం.సీ మాజీ చైర్మన్),సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు)(అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్),పోతుల వరప్రసాద్ రెడ్డి (బుజ్జి)(బిక్కవోలు మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్), బొడ్డు ముత్యాలరావు (వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ),మండా రాజారెడ్డి (వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి),సత్తి హరి ప్రసాద్ రెడ్డి(గ్రామ శాఖ అధ్యక్షులు),జంగా మురళీ కృష్ణారెడ్డి (గ్రామఉపసర్పంచ్),పడాలవీరవెంకటసత్యనారాయ ణ రెడ్డి (పి. వి)(ఎంపీటీసీ సభ్యులు),బుద్దాల కన్నారావు బ్రదర్స్,తమ్మిరెడ్డి నాగ శ్రీనివాస్ రెడ్డి (నాగు)(లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ మాజీ చైర్మన్),జంగా గంగాధర్ రెడ్డి (మాజీ ఎంపీటీసీ సభ్యులు),యమసాని రవీంద్ర పాపారెడ్డి (మాజీ సొసైటీ చైర్మన్),గువ్వల సత్తిరెడ్డి, యమసాని సుమన్,కేతప్రసాద్,కోరుకొండనాగేశ్వరరావు,గంద్రా ల విజయ శేఖర్ రెడ్డి,కర్రి త్రినాథరెడ్డి(బాబి),వత్స సత్తిబాబు,కొట్టువీరవెంకటరావు,బాధిరెడ్డిభీమన్న, రేలంగి మల్లేశ్వరరావు, యమసాని సుదీప్,కల్లిశెట్టి ఫాల్గుణ, తళ్ళ నిరంజన్ రెడ్డి,మాదాల చక్రం, జీవన్, శేఖర్,తళ్ళ చంటి(సత్య శ్రీ సప్లై కంపెనీ),బొల్లారెడ్డి లక్ష్మీనారాయణ తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమాను లు పాల్గొన్నారు

## కార్తీక పౌర్ణమితో పోటెత్తిన భక్తులు.:-వైభవంగా జ్వాలా తోరణం.




**జనసముద్రం న్యూస్ ,నవంబర్ 5**
**ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఉపాలయమైన క్షేత్రపాలకుని గా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని బుధవారం కార్తీక పౌర్ణమి కావటంతో స్వామి వారి దర్శనానికి వేకువజాము నుంచి భక్తులు, శివ భక్తులు క్యూలైన్లో క్యూ కట్టారు. తెల్లవారుజామునే దేవస్థానం సిబ్బంది ఆలయాన్ని పరిసరాలను సుగంధ భరిత పుష్పమాలికలు ,మామిడి తోరణాలు ,అరటి బోదెల తో శోభాయమానంగా తీర్చిదిద్దారు. అర్చకులు గర్భాలయంలో కొలువైన స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృతాల తో అభిషేకాలు చేశారు. మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో ఉసిరి చెట్టు కింద దీపారాధన చేశారు. హరిహర మహాదేవ అంటూ వందలాది మంది భక్తులు శివ నామస్మరణ చేస్తు స్వామివారిని దర్శించుకున్నారు. .

ఆలయంలో ప్రతి ఏడాది కార్తీక పౌర్ణమి నాడు ఆలయంలో జ్వాలాతోరణాన్ని నిర్వహించడం ఆనవైతిగా వస్తున్న అంశం.

ఈక్రమంలోనేఅభిషేకం,జ్వాలాతోరణంకార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు . అనంతరం పల్లకిలో స్వామివారిని ఆ సిన్నులు చేసి ఆలయ ఆవరణలో జ్వాలా తోరణాన్ని ఏర్పాటు చేశారు.శాస్త్రోక్తంగా జ్వాలా తోరణాన్ని వెలిగించి భగభగ మండే జ్వాలల మధ్య స్వామి వారి పల్లకీ సేవను నిర్వహించారు. ఆధ్యాంతం భక్తి పార్వశంతో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం రాత్రి నిర్వహించిన జ్వాల ద్వారా మహోత్సవం భక్తులకు కనువిందు చేసింది.ముందుగా గంగా పార్వతీ సమేత శివదేవుని ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి పల్లకి వాహనంలో తోరణం వద్దకు తీసుకువచ్చారు .అనంతరం ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణమూర్తి, డీఈవో భద్రాజి, ఏఈఓ ఎం. దుర్గారావు, సూపర్నెంట్ కేవీడి ప్రసాదు పూజలు నిర్వహించారు.

అనంతరంతోరణాన్నివెలిగించిస్వామివారి వాహనాన్ని దాని కింద నుంచి మూడుసార్లు తిప్పారు.ఆలయ అధికారులు, అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించిన రావణబ్రహ్మ వాహనంపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి గ్రామోత్సవ క్రతువు వైభవంగా జరిగింది. శివపార్వతుల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పుష్పాలతోఅలంకరించిఊరేగింపుక్షేత్రపురవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవాన్ని కన్నుల పండువగా సాగింది.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# పోల్ రెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి 250 కుటుంబాలు టిడిపిలో చేరిక.

## , కుర్నూతల గ్రామల నుండి పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు మంత్రి మండిపల్లి సమక్షంలో టిడిపిలోకి చేరిక





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 5**

లక్కిరెడ్డిపల్లి మండలంలోని దేవలంపల్లి నందు పోలిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మూడు గ్రామాల వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు..

చేరిన వారందరికీ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి... ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని కోరారు. కొత్త గా టీడీపీ లో చేరేవారిని కలుపుకుపోవాలని మండల టిడిపి నాయకులకు కార్యకర్తలకు మంత్రి సూచించాడు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి , మౌర్యా రెడ్డి,ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్, ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి మరియు టీడీపీ సీనియర్ నాయకులు గాజుల ఖాదర భాష, లక్కడిపల్లిమండలఅధ్యక్షుడు యనమల మదన్మోహన్, సుబ్బారెడ్డి,సిద్ధక వెంకట్రామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, సుధీర్,మాజీ డిసిసిబి డైరెక్టర్ పోల్రెడ్డి సుబ్బారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ దేవేంద్ర రెడ్డి, డీలర్ సుబ్బయ్య, కృష్ణ,ఏఎంసీ చైర్మన్ షఫీ నాయక్, మల్లికార్జున, పాపయ్య,మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి,ఎంపీటీసీ రాజేంద్రనాథ్ రెడ్డి,శివారెడ్డి, జయరాం,బడుగు వాసు, కావలి ఆంజనేయులు, ,దండే శ్రీను,సుధాకర్ యాదవ్,మధు, ఓబులేసు కట్టమీద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాల తనిఖీ



**పుల్లల చెరువు,నవంబర్ 6 జనసముద్రం న్యూస్.**

మండలంలోని చాపల మడుగులో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో షేక్.మహమ్మద్ ఖాసీం బుధవారం తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించి,విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

పాఠశాలకు క్యాచ్ మెంట్ ఏరియాలో ఉన్న విద్యార్థులందరిని పాఠశాలలో చేర్పించాలని ఎంఈవో మహ్మద్ ఖాసీం తెలిపారు.పిల్లలను పాఠశాలలో చేర్పించడంలో తల్లిదండ్రులు,గ్రామస్థుల సహకారం తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు.

# మాచర్ల వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్తీక వనభోజనాలు





**జనసముద్రంన్యూస్, మాచర్ల,, నవంబర్ 5**

కార్తీక మాసమును పురస్కరించుకొని స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో గల స్వామి వివేకానంద సేవాశ్రమం నందు 05.11.2025 బుధవారం రోజు కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ , చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. కుల,మత ,వర్గ, భాష ,భేదం లేకుండా అందరినీ సమన్వయ పరుస్తూ సహ పంక్తి భోజనాలు ఏర్పాటు చేసినట్లు గోవింద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్యులు, పెద్దలు మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి .వేణుబాబు హాజరై మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఈ విధంగా సహ పంక్తి భోజనాలు ఏర్పాటు చేయటం సమాజంలో ఎలాంటి రుగ్మతలు లేకుండా అందరూ కలిసి మెలిసి జీవించడానికిఎంతోదోహదపడతాయని మహానుభావులు కన్న కలలు నిజం కావాలంటే, నవభారత నిర్మాణం జరగాలంటే అందరూ కుల,మత ,వర్గ భాషా,బేదాలు లేకుండా కలిసికట్టుగా జీవనయానం చేసేందుకు ఇలాంటి సహపంక్తి భోజనాలు ప్రజల్లో సమైక్యతకు దోహదపడతాయని డి. వేణుబాబు గారు తెలిపారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ మానవసేవయే, మాధవ సేవ అన్న స్వామి వివేకానంద యొక్క స్ఫూర్తితో భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరిని సోదర, సోదరీ మణులుగా భావించి అందరూ ఐక్యంగా జీవించేందుకు ప్రతి సంవత్సరం కూడా కార్తీక మాసంలో ముఖ్యంగా కార్తీక పౌర్ణమి రోజున ఇలాంటి కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని గోవింద రెడ్డి తెలిపారు.

ఈసందర్భంగా కంభంపాడు గ్రామానికి చెందినటువంటి భక్త బృందం మరియు మాచర్ల పట్టణానికి భ భజన కార్యక్రమంలో పాల్గొని మంచి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా భగవంతుని కీర్తనలు పాడి, అందర్నీ ఆహ్లాద పరిచారు అనంతరం అందరికీ భోజన ప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు గోవింద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ సీనియర్ లాయర్ నాగిరెడ్డి, సిడిపిఓ కృష్ణవేణి,డిప్యూటీ ఎక్స్ డి ఓ రామకృష్ణ, ఈ.చంద్రయ్య,పి.హరిబాబు,పి.శ్రీనివాసరావు, రాయప్ప, సిహెచ్.రుక్మిణి, ఏ.రాజేశ్వరి, మంగమ్మ, సుందరమ్మ, రామచంద్రరావు,అనేకమందిఅధికారులు, అనధికారులు, భక్తులు, సేవా సమితి సభ్యులు, పట్టణ ప్రజలు, భక్త బృందం వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినట్లు గోవింద్ రెడ్డి తెలిపారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram